# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

గురువారం
హైదరాబాద్
27.03.2025

సంపుటి : 15 సంచిక: 198
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## డికాక్ ఖతర్నాక్ ఇన్నింగ్స్.. బోణీ కొట్టిన కోల్‌కతా..!

ఐపీఎల్ 18వ సీజన్‌ను ఓటమితో ఆరంభించిన కోల్‌కతా నైట్ రైడర్స్ బోణీ కొట్టింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డికాక్(97 నాటౌట్) అజేయ అర్ధ శతకంతో చెలరేగి జట్టుకు విజయాన్ని అందించాడు. మొదట బంతితో రాజస్థాన్ రాయల్స్‌ను కట్టడి చేసిన కోల్‌కతా ఆపై 152 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. టర్నింగ్ అవుతున్న పిచ్‌పై ఓపెనర్ డికాక్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ(18 నాటౌట్) సహకారంతో జట్టును గెలుపు దిశగా నడిపాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన 18వ ఓవర్లో 4, 6, 6 బాదిన డికాక్ కోల్‌కతాకు సూపర్ విక్టరీని కట్టబెట్టాడు. దాంతో, తొలి సీజన్ చాంపియన్ రాజస్థాన్‌కు వరుసగా రెండో ఓటమి మూటగట్టుకుంది.

# బెట్టింగ్ యాప్స్ పై దర్యాప్తుకు సిట్

- రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం
- వీటిపై ప్రచారం కల్పించిన వారిని విచారిస్తే సరిపోదు
- స్పెషల్ ఇన్వెస్టిగేషన్ తోనే దీనికి అడ్డుకట్ట వేయగలం
- ఇలాంటి కేసుల్లో పడే శిక్షను పెంచేలా సవరణ బిల్లు తీసుకొస్తాం
- శాంతి భద్రతల విషయంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది
- రాష్ట్రం దివాలా తీస్తే బీఆర్ఎస్ నేతలు సంతోషపడతారా?
- లా అండ్ ఆర్డర్ కంట్రోల్ విషయంలో ఎక్కడా రాజీపడలేదు
- ప్రతిస్థాయిలో విద్యారంగం రోజురోజుకు క్షీణిస్తోంది
- గాంధీ స్ఫూర్తితో విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తాం
- శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్



**చట్టం , హైదరాబాద్:** ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ పట్ల కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీటికి అడ్డుకట్ట వేసి నిషేధించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. ఇలాంటి కేసుల్లో పడే శిక్షలను కూడా సవరించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ ప్రచారం కల్పించినవారిని విచారించాం. ప్రచారం కల్పించినవారిని విచారించడంతోనే ఈ సమస్యకు పరిష్కారం లభించినట్లు కాదు. సిట్ ఏర్పాటు చేసి వీటికి అడ్డకట్ట వేయాలని నిర్ణయించాం. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవు' అని సీఎం రేవంత్ హెచ్చరించారు. రాష్ట్రంలో హోంశాఖ, శాంతి భద్రతలు, ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ పై మాజీ మంత్రి హరీశ్‌రావు లేవనెత్తిన పలు అంశాలపై రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం 2021లో ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును ప్రవేశపెడతామని సీఎం రేవంత్ తెలిపారు.

**లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడలేదు**

శాంతిభద్రతల విషయంలోనూ కొందరు విమర్శలు చేస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో ఎంత ఉదాసీనంగా ఉందో అందరికీ తెలుసన్నారు. 'దిశ ఘటన, న్యాయవాద దంపతుల హత్య వంటివి గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణలు. న్యాయవాద దంపతులను నడిరోడ్డుపై చంపేస్తే ఇప్పటికీ చర్యల్లేవు. సింగరేణి కాలనీలో ఆరేళ్ల బాలిక హత్యాచార ఉదంతంలో ఆనాడు చర్యలు తీసుకోలేదు. మహిళలపై దాడుల విషయంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. జూబ్లీహిల్స్ పబ్ కేసులో బీఆర్ఎస్ నేత కుమారుడే ఉన్నా పట్టించుకోలేదు. ఒక మంత్రి కుమారుడి ప్రమేయం ఉందని అప్పట్లో వార్తలొచ్చాయి. శాంతిభద్రతల విషయంలో దుష్ప్రచారం చేయడం ద్వారా రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులను అడ్డుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం కుప్పకూలిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రం దివాలా తీస్తే బీఆర్ఎస్ నేతలు సంతోషపడతారా? అధికారకాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారమైనా చేస్తారా? ఈ 15 నెలల పాలనలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడైనా రాజీపడ్డామా?' అని సీఎం ప్రశ్నించారు.


**దేశంలోనే తెలంగాణ నంబర్ వన్**

ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని సీఎం రేవంత్ తెలిపారు. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. 'కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారు? గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకు కొనసాగించరు? ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంత మాత్రాన ఇప్పుడే రావు. బీఆర్ఎస్ ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను' అని సీఎం పేర్కొన్నారు.

## విద్యారంగం క్షీణిస్తోంది..

ప్రతిస్థాయిలో విద్యారంగం రోజు రోజుకూ క్షీణించిపోతోందని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. శాసన మండలిలో బుధవారం విద్యాశాఖపై సీఎం మాట్లాడారు. '2021లో 3, 5 తరగతుల విద్యార్థులపై నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే జరిగింది. ఈ సర్వే ప్రకారం 75శాతం మంది విద్యార్థులు కనీస సామర్థ్యాలు చూపట్లేదు. తెలంగాణ ర్యాంకు చివరి నుంచి ఐదో స్థానంలో ఉంది. 3వ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పరిజ్ఞానంలో తెలంగాణ 36వ స్థానంలో ఉంది. దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ దిగువన ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదో తరగతి విద్యార్థులు రెండో తరగతి పుస్తకాలు చదవలేని పరిస్థితి. ప్రతి స్థాయిలో విద్యారంగం రోజు రోజుకూ క్షీణించిపోతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 11వేలకు పైగా టీచర్ల నియామకం చేపట్టాం. 21వేల మందికి పైగా టీచర్లకు పదోన్నతులు కల్పించాం. ఏడెనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 36వేల మంది టీచర్ల బదిలీ చేపట్టాం. కలెక్టర్లనైనా బదిలీ చేయవచ్చుగానీ, టీచర్ల బదిలీ ఆషామాషీ కాదు. 36వేల మంది టీచర్లను చిన్న ఆరోపణలు లేకుండా బదిలీ చేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులపై రూ.1.08లక్షలు చొప్పున ఖర్చు చేస్తున్నాం. ప్రైవేటులో రూ.50వేల వరకు ఖర్చయితే.. ప్రభుత్వ పాఠశాలల్లో రూ.లక్ష ఖర్చవుతోంది. బడ్జెట్‌లో విద్యకు ప్రాధాన్యమిస్తూ రూ.23,108 కోట్లు కేటాయించాం. విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయించినా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇందుకు ప్రభుత్వమే కాదు.. సమాజం బాధ్యత తీసుకోవాలి. లోతుగా విశ్లేషించి సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయ కోణంలో ఆలోచన చేసినంత కాలం విద్యారంగం ప్రక్షాళన కాదు. విద్య పట్ల ప్రత్యేక విధానం తీసుకురావాలనేది ప్రభుత్వ ఉద్దేశం.

## ఈ నెల 30 నుంచి రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం



- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మేడిగడ్డ బ్యారేజ్ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చింది
- ఎన్డీఎస్ఏ ఫైనల్ రిపోర్ట్ వచ్చాక రిపేర్లపై దృష్టిపెడతాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**చట్టం , హైదరాబాద్:** దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు ఇకపైనా పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు. బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## నా మైక్ మధ్యలోనే కట్ చేశారు



**చట్టం , హైదరాబాద్:** పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని.. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బుధవారం బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. 'సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదు అని కౌల్ అండ్ శకధర్ పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్ క్వాలిఫై కారని, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఏప్రిల్ నుంచి భూ భారతి

- ధరణి పోర్టల్ కష్టాల నుంచి శాశ్వత విముక్తి కల్పిస్తాం
- దేశానికి రోల్ మోడల్ గా భూ భారతి చట్టాన్ని తీసుకొస్తున్నాం
- అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**చట్టం , హైదరాబాద్:** ధరణి పోర్టల్ కష్టాల నుంచి శాశ్వత విముక్తి కల్పించేలా.. దేశానికి రోల్ మోడల్‌గా ఏప్రిల్‌లో భూ భారతి చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం అసెంబ్లీలో రెవెన్యూ పద్దుపై జరిగిన చర్చకు మంత్రి పొంగులేటి సమాధానం ఇచ్చారు. రైతులకు కొత్త సమస్యలను తెచ్చి పెట్టిన ధరణిని తాము అధికారంలోకి వస్తే బంగాళాఖాతంలో కలుపుతామని ఆనాడు తమ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క ఎన్నికల హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకొని ధరణిని బంగాళాఖాతంలో వేసి ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు. అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల్లోనే విధివిధానాలు రూపొందించి చట్టాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జరుగుతున్న కసరత్తు చివరి దశకు చేరిందన్నారు. సెక్రటేరియట్ లో కూర్చొని రూల్స్ ఫ్రేమ్ చేయకుండా విస్తృత స్థాయిలో అధికారులు, మేధావులు, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు తీసుకొని అందరి అభిప్రాయాలను తీసుకొని భూ భారతి చట్టాన్ని తయారు చేశామన్నారు. అందుకు అనుగుణంగానే విధివిధానాలు రూపొందించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## 30 శాతం కమీషన్లు.. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు

- అసెంబ్లీలో కేటీఆర్ వర్సెస్ భట్టి
- కాంగ్రెస్ నేతలు కమీషన్లు తీసుకుంటున్నారన్న కేటీఆర్
- నిరూపించకపోతే క్షమాపణ చెప్పాలన్న డిప్యూటీ సీఎం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో హీటెక్కిన అసెంబ్లీ
- కేటీఆర్ కామెంట్స్ ను రికార్డుల నుంచి తొలగించిన స్పీకర్
- సభ నుంచి వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- భూభారతిపైనా సభలో వాడివేడి చర్చ
- ధరణిని బంగాళాఖాతంలో వేశామన్న డిప్యూటీ సీఎం



**చట్టం , హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన కామెంట్స్ తో బుధవారం అసెంబ్లీ సమావేశాలు హీటెక్కాయి. పనులు కావాలంటే కాంగ్రెస్ నేతలు 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోందని కేటీఆర్ కామెంట్స్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా అధికార పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని భట్టి విక్రమార్క అన్నారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో సభలో వాతావరణం వేడెక్కింది. కేటీఆర్ చేసిన ఆరోపణలను నిరూపించాలని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. లేదంటే సభలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. కేటీఆర్ గౌరవంగా మాట్లాడతారని ఊహించానని.. సభనే కాదు.. రాష్ట్రాన్నే ఆయన తప్పుదోవ పట్టిస్తున్నారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. మరోవైపు కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. ఆ తర్వాత బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఎమ్మెల్యేల ఎంట్రీ డోర్ వద్ద వారు నిరసనకు దిగారు. 20 శాతం,

## నాకు తెలుగు రాదు.. సీతక్కకు ఇంగ్లీష్.. ఉర్దూ రాదు

- నేను చెప్పేది ఆమెకు అర్థం కావట్లేదు
- మంత్రిపై విమర్శలు చేసిన మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్
- మాతృభాషలోనే మాట్లాడుతానంటూ సీతక్క స్ట్రాంగ్ రిప్లయ్



**చట్టం , హైదరాబాద్:** మంత్రి సీతక్కపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తనకు తెలుగు రాదని.. సీతక్కకు ఇంగ్లిష్, ఉర్దూ అర్థం కావట్లేదంటూ కామెంట్స్ చేశారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పై చర్చ జరిగింది. ఈ క్రమంలోనే మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. భాష వల్ల తనకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మంత్రికి నేను చెప్పేది అర్థం కాలేదని.. ఆమెకు నా ఇంగ్లీష్ , నా ఉర్దూ రెండూ అర్థం కావట్లేదన్నారు. ఆమె మాట్లాడే తెలుగు నాకు అర్థం కావట్లేదన్నారు. అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు సీతక్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'బీఆర్ఎస్ హయాంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదు.. ఇవ్వలేదు అని చెప్పానని, దానికి మీకు ఇంగ్లీష్ రాదు, హిందీ రాదు అంటున్నారని మండిపడ్డారు. నా మాతృ భాష తెలుగు అని.. అందుకే నేను ఇంగ్లీష్, హిందీ భాషలో మాట్లాడలేనని చెప్పారు. ఎందుకంటే తాను తెలుగు రాష్ట్రంలోనే జన్మించానని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగిన వ్యక్తిగా ప్రజల సమస్యలను అర్థం చేసుకోగలనని మంత్రి స్పష్టం చేశారు.

## నీలా సహకార సంఘంలో నిర్వహించిన మహాజనసభ



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీల సహకార సంఘం లో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మీర్జ ఇమాంబేగ్ అధ్యక్షతన మహాజనసభను నిర్వహించారు. మహాజన సభకు సంఘం పరిధిలోని అన్ని గ్రామాల సంఘం సభ్యులు హాజరైనారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఈ ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలు, లాభనష్టాలు, జమ ఖర్చుల, వివరాలు మహాసభలో వివరించారు. సహకారం సంఘం అధ్యక్షులు మీర్జా ఇమామ్ బేగ్ మాట్లాడుతూ సంఘం సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రాయి తిని, ప్రభుత్వ పథకాలను పొంద వచ్చు అని గుర్తు చేశారు. సహకార సంఘంలో సభ్యత్వం పొంది ఉన్న ప్రతి ఒక్కరు సహకార సంఘం అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ వస్తుందని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు షేక్ ఆఫీస్, తంబాకు చిన్న సాయిలు, నూనెల ఆకాష్, లాయక్ అలీ ఖాన్, అంజుం సుల్తానా, మీర్జా అబ్బన్ బేగ్, మరియు సంఘం సభ్యులు, సహకార సంఘం కార్యదర్శి ఆర్ఎస్ రాందాస్, కార్యాలయ సిబ్బంది ఎం శంకర్, అర్జాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న బాన్సువాడవాసి



**చట్టం బాన్సువాడ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం సంగమేశ్వర కాలనీ కి చెందిన వ్యక్తి మంచి వ్యక్తిత్వం అందరితో చలాకిగా మాట్లాడే సంగమేశ్వర్ కొన్ని సంవత్సరాలుగా భార్య మానసిక స్థితి బాగోలేకున్నా పట్టణంలో టీవీల రిపేర్ చేస్తూ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఇంటి పెద్దగా భారం మోస్తూ ఇంటిని నెట్టుకొచ్చే సంగమేశ్వర్ కు ఇప్పుడు వీధి వక్రీకరించింది నరాల బలహీనతొ కుడి కాళ్ళు ఇన్ఫెక్షన్ సోకడంతో అతనికి మెరుగైన చికిత్స అందించాలంటే 3 లక్షల వరకు ఖర్చు అవడం జరుగుతుంది. పరిస్థితి విషమించడంతో చికిత్స అందించకుంటే కాళ్ళు తొలగించే పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు తెలిపారు. ఆయన ఇప్పుడు ఆపన్న హస్తం కోసం వేయికండ్లతొ వేచి చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి దయనిక స్థితిలో ఉన్న సంగమేశ్వర్ తనను ఆదుకోవాలని కోరుతున్నారు చికిత్స కోసం సహాయం చేయాలని ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు..

## నవోదయ ఫలితాలో విద్యార్థులు ప్రతిభ..



**చట్టం బాన్సువాడ :** బీర్కూర్ మండల కేంద్రంలోని సన్ రైజ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్షలో సన్ రైజ్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఐదో తరగతి విద్యార్థినిలు Y. ధనశ్రీ E. సమీక్ష నవోదయ పాఠశాలకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు బీర్కూర్ మండల విద్య వనరుల కేంద్రంలో ఎంపిక అయిన విద్యార్థులను ఎంఈవో వెంకన్న సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల రాజశేఖర్, రజిత, శ్రీనివాస్, సల్మాన్ ఇతరులు ఉన్నారు.

## కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గర్వకారణం

- బీసీ కమిషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర రజక సంఘం
- కన్వీనర్ మైలారం రాము



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అసెంబ్లీ సమావేశాల్లో చారిత్రాత్మక మైనటువంటి బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందిన శుభ సందర్భంగా బుధవారం వేములవాడలో పర్యటిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వారి బృందానికి రాష్ట్ర రజక సంఘం కన్వీనర్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్యకాలంలో వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోటిలోని మహిళా యూనివర్సిటీకి ప్రతిపాదించడం చాలా గొప్ప విషయమని ఇది యావత్ రజక కులానికి గర్వకారణమని కొనియాడారు. అనేకమంది బీసీ కులాలు ఇప్పటికి కూడా చేతివృత్తులపైనే ఆధారపడుతున్నారని వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా మరింతగా తోడ్పాటు అందిస్తే బీసీ కులాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. బీసీల అభివృద్ధికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేశారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో జాలిగపు బిక్షపతి సేవలు ఎనలేనివి



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** ఉపాధ్యాయ వృత్తిలో జాలిగపు బిక్షపతి సేవలు ఎనలేనివి అని కాటారం మండల విద్యాధికారి శ్రీదేవి అన్నారు కాటారం మండలం అంకుశా పూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న జాలిగపు బిక్షపతి పదవీ విరమణ సన్మాన సభ అంకుశాపూర్ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కదవెండి ప్రభాకర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత బిక్షపతికి దక్కుతుందని అన్నారు. వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అతిది పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ సేవా భావమే పని చేసిన పాఠశాలల్లో అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం బిక్షపతి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు పిఆర్టియూ లో అంకితభావం గల కార్యకర్తగా పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి మహా ముత్తారం మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి డి టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి రమణా రెడ్డి కాటారం మండల పి ఆర్ టీ యు భాద్యులు రవీందర్ తిరుపతి, రేగొండ మండల బాధ్యులు దుస్స సదాకర్, కోమి రెడ్డి, మధుకర్ రెడ్డి, ఆలూరి రమేష్, రాష్ట్ర బాధ్యులు కామిడి సతీష్ రెడ్డి, మంత్రి లింగ మూర్తి, మాజీ ఎం ఈ ఓ గుండు సారంగపాణి, చింతకానీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శైలజ, కొండ పర్తి హరి ప్రసాద్, పాకాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి రాజేంద్ర ప్రసాద్, కొంకల గీతా రెడ్డి, పెనుకుల యాదగిరి, చేరి ప్రభాకర్ రెడ్డి, వీరేశం, విజయ్ కుమార్, పాకాల శ్రీనివాస్, రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు, బందు మిత్రులు పాల్గొని భిక్షపతి సేవలను స్మరిస్తూ సన్మానించారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



**చట్టం, శంషాబాద్ :** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ లో నిర్వహిస్తున్నామని రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు తెలిపారు. రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ మేస్త్రీలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం శంషాబాద్ మండల కేంద్రంలోని హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... వలస కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకుంటున్న గుత్తేదారుల మీద బహుళ అంతస్తుల నిర్మాణ బడ కంపెనీల యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి ఎక్కువ పని గంటలు చేస్తున్నారని ఏమాత్రం సేఫ్టీ లేకుండా వారితో పని చేయించి ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అంగవైకల్యం చెందిన ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే యాజమాన్యాలు గుత్తేదారులు కలిసి వారి సొంత గ్రామాలకు తరలిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వలస కార్మికుల బ్రతుకులు దయనీయంగా ఉన్నాయని వారి సమస్యల మీద రాబోయే కాలంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. లేబర్ అడ్డా దగ్గర మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల మహిళా కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే జిల్లాలోని లేబర్ గడ్డల దగ్గర బాత్రూంలు నిర్మించాలని షెడ్డుల నిర్మాణాలు చేపట్టాలని అన్నపూర్ణ పథకం ద్వారా ఐదు రూపాయల భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేనియెడల రాబోయే కాలంలో అసంగటితరంగ కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర మహాసభల మొదటి రోజు ఏప్రిల్ 21న మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ బహిరంగ సభలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య నరసింహారెడ్డి, జిల్లా నాయకుడు అన్యపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ సహకార సంఘంలో మహాజనసభ



- సంఘంలో తీసుకున్న అప్పులు సకాలంలో రెన్యువల్ చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు షేక్ మొయినుద్దీన్

**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ అధ్యక్షులు షేక్ మొయినుద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో సహకార సంఘం పాలక వర్గ సభ్యులు, సంఘం సభ్యుల, సమక్షంలో ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీల గురించి వివరించారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు షేక్ మొయినుద్దీన్ మాట్లాడుతూ సంఘంలో తీసుకున్న అప్పులు సకాలంలో రెన్యువల్ చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. సహకార సంఘం సభ్యుల సహకారంతో సంఘంను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళచ్చని గుర్తు చేశారు. పంటలు పండించిన వడ్లు ఎండబెట్టి 80%శాతం వరకు మ్యాచురి వచ్చినట్లయితే సహకార సంఘం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దని, గతంలో దళారులకు అమ్మినవాళ్ల పైసలు ఇప్పటివరకు రాలేదని గుర్తు చేశారు. మార్చు చివరి వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షులు ఆసాని ప్రశాంత్, పాలక వర్గ సభ్యులు అగ్గు నారాయణ, బొడ్డోల సాయిలు, ఖదీర్ పాషా, అంచనా సుధాకర్, ఆయిటి చంద్ర కళ, మన్నె సావిత్రి , మరియు సంఘం సభ్యులు, సహకార సంఘం సీఈవో ఇంద్రసేన్, కార్యాలయ సిబ్బంది ఆర్ సాయిబాబా, జి మురళి , కిషోర్, ఎల్ శ్రీనివాస్, సిహెచ్ హరీష్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీళ్లు రాకుండా కాలువను ధ్వంసం

- ఆందోళన వ్యక్తం చేసిన బెల్లంకుట రైతులు
- దోషులను శిక్షించి సాగునీరు అందించాలని డిమాండ్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగరు ప్రారంభమైన నాటి నుండి బెల్లంకుంట రైతులను సాగునీళ్ల కోసం అనేక తండాలు పడ్డామని ఈ సంవత్సరం నీళ్లు వచ్చి మా పంటలు పండుతాయి అనుకుంటే గత రాత్రి దుండగులు కావాలని మా కాలువను మూసివేయడం పాసవిక చర్య అని వారి పైన చర్యలు తీసుకోవాలని బెల్లంకుంట రైతులు కోరారు. బుధవారం రోజు చిన్నకోడూరు మండల కేంద్రంలో బెల్లం కుంట రైతులు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తుందని సాగునీటి కోసము అనేక ఇబ్బందులు పడ్డామని ఈ చెరువు కింద దాదాపుగా 200 మంది రైతులను ఉంటామని సాగుకు నీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని మా బాధను స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు కి విన్నవించుకోగా ఆయన స్వయంకృషితో ఇరిగేషన్ అధికారుల ద్వారా కాలువ తీయించి అందులో పైపులు వేసి పక్షం రోజుల క్రితం సాగునీరు వదలగా గత రాత్రి కావాలని కొంతమంది ఆ యొక్క కాలువ పైపులను బండరాళ్లతో మూసివేసి వృధా కాకుండా నీరును ఆపుకునే సంచులను ధ్వంసం చేసినారు ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి బెల్లం కుంట నిండే విధంగా సాగునీరు వదిలి కాలువను ధ్వంసం చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్డి రాజిరెడ్డి, గడ్డ మీద రాజేశం, జంగిటి ఆనందం, ఏదుల అశోక్ రెడ్డి, ఏదుల శ్రీనివాసరెడ్డి, కుందేళ్ళ దశరథం, జంగిటి శ్రీనివాస్, గోపాల్, గోపయ్య, శేఖర్, ఇట్టబోయిన బాల పోసి, ఇట్టబోయిన కనకయ్య, ఉపరబోయిన శంకర్, రాజు, వికాస్, జంగిటి శ్రీశైలం, రాజు తదితరులు ఉన్నారు.

## మిడ్ మానేరు ముంపు నిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలి



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తానన్న 504000 రూపాయలు వెంటనే ఇవ్వాలని, ముంపు గ్రామాలలో ఇంకా పెండింగ్ లో ఉన్న ఇండ్ల నష్టపరిహారం, పట్టాలు, ప్యాకేజీ ఇచ్చి ముంపు గ్రామ నిర్వాసితులకు ఉపాధి చూపించగలరని వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కి వితనిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవిదంగా చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎరుగోక్కుల రమేష్, తిప్పారవేని రాజు, జింక శ్రీనివాస్, కార్యదర్శి కొలునురి సంజీవ్ రెడ్డి, కోశాధికారి సోలంకి అరవింద్, అధికార ప్రతినిదులు కర్రె పవన్, విశ్వనాథం శ్రీధర్, దళిత మోర్చా అధ్యక్షుడు గంట మహేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొమ్మనబోయిన సంతోష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు బొల్లు తిరుపతి, తునికి అజయ్, భూత్ అధ్యక్షులు నాగుల సురేష్ గౌడ్, రెడ్డవేని రాజు, బాలక్రిష్ణ, ఎర్రం లక్ష్మి నర్సు, నాయకులు గుండెకర్ల లక్ష్మణ్, పోచంపల్లి భాను, చల్లా నర్సయ్య, జ్వాల లక్ష్మారెడ్డి, దామోదర రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, ముడికే రాములు, నాంపల్లి తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ జీవం మాత్రమే ఇస్తాడు కానీ తల్లితండ్రులు జీవితం ఇస్తారు

- పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్



**చట్టంనారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చాప్ట (కే) గ్రామంలో అఖండ హరినామ సప్తాహ కార్యక్రమంలో భాగంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత (మల్లయ్య గిరి మరియు దెగల్ మాడి ఆశ్రమ పీఠాధిపతి) గ్రామం చిల్లపల్లి &కుప్ప నగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి బుధవారం డప్పు చప్పులతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ మాట్లాడుతూ సంగీత రూపంలో కన్నా తల్లి కన్ను మూస్తే ఏడుపేందుకు రా.. ఉన్నంత కాలం కళ్ళతో తన్నుడేందుకు రా... అంటూ తల్లితండ్రులను కంటికి రేప్పోలే చూసుకోవాలి అన్నారు. నిత్యం భగవద్గీతను చదవాలి, ధ్యానం చెయ్యాలి. జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లిదండ్రుల తరువాత మనకు మొదట గురువే ప్రత్యేక్ష్య దైవ స్వరూపం... తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి వాళ్లు మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం ఆకలిసినప్పుడు ఇంత అన్నం పెడితే అదే గొప్పగా భవిస్తారు. మనసు శాంతి ఉండాలంటే ధ్యానంతో సాదించావచ్చు అని అన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాప్ట కె గ్రామ భక్తులు మరియు చుట్టుపక్కల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన హావార్డ్ పార్క్ హైస్కూల్ విద్యార్థులు




**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి:** జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన హావార్డ్ పార్క్ హైస్కూల్ కల్లెడి విద్యార్థులు నిత్యశ్రీ, వర్షిత తమ పాఠశాల నుంచి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపిక అయినట్లు పాఠశాల డైరెక్టర్ బి.బాబురావ్, పాఠశాల కరస్పాండెంట్ పృధ్వి తెలిపారు. బుధవారం నిర్వహించిన అభినందన సభలో ఎంపిక అయిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిక అయిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వారి పిల్లలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినందుకు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠ



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ పట్టణ పరిధిలో గల బాబా నగర్ గ్రామంలోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ, హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం గ్రామంలోని భక్తుల నమ్మకానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలాని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..

- నాయిని వెంకట్ గౌడ్



**చట్టం, కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి వడ్డేరా కాలాని నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దంగుల శేకులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు, కొమ్ముల రాజాగౌడ్ 2500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలొ కొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్దిరాములు, పుల్లబోయిన దుర్గేష్, ముదిరాజ్, చింతకుంట ఏగొండ, నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## "మై ఆటో ఇస్ సేఫ్" సురక్షిత ప్రయాణం కార్యక్రమం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధ్యక్షతన




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పరిధిలోని మూడు మండలాల ఆటో యూనియన్ డ్రైవర్లతో జిల్లా సూపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అధ్యక్షతన మై ఆటో ఇస్ సేఫ్ సురక్షిత ప్రయాణం కార్యక్రమాన్ని వెల్లుల్ల రోడ్డులోని విఆర్ఎం గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు సురక్షిత ప్రయాణం నిమిత్తం స్కానార్లు ఏర్పాటు చేయడం సంతోషమని పలువురు డ్రైవర్లు అన్నారు. ప్రయాణికులకు ముఖ్యంగా మహిళలకు పూర్తి భద్రత ఉండి ప్రయాణికులు అధికంగా ఆటోలలో ప్రయాణించడం జరుగుతుందని దాని వల్ల ఆటో నడుపుకొని జీవించేవారు ఆర్థికంగా బలపడుతారని అన్నారు. ఆటోలకు అన్నిరకాల పర్మిషన్ లు తీసుకోని ప్రభుత్వానికి సహకరించగలరని మోటార్ వేకిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించేందుకు పోలీస్ శాఖ పటిష్టబందోబస్తూ ఏర్పాటు చేస్తుందని, అవాంఛనియ, అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లయితే ఈ స్కానర్ ద్వారా నేరస్తులను పట్టుకోవడానికి తోడ్పడుతుందని జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలియజేశారు.

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

@ChattamTV

గురువారం

27.03.2025



# రబీ సీజన్ వరిధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

**చట్ట వికారాబాద్ ప్రతినిధి :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 202425 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండ నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ,ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరిదాన్యం తీసుకురావాలని, జిల్లా లో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ 2320/ లు, మరియు సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500/ లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ 2300/ ప్రతి క్వింటలకు ఉంటుందని, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు , తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో, జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు, డి.



యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్ టీ ఎ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.

## "సీసీ రోడ్డు" పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో శివ సాయి కాలనీలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహకారంతో సీసీ రోడ్ నిర్మాణం కొరకు రూ .15 లక్షల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులను బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప సెట్ కారు కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్ , ఉత్తం, విశ్వనాథ్ రెడ్డి గంగారాం సార్ , బండు పటేల్ , సంజు రిపోర్టర్ , లక్ష్మణ్ పటేల్ , జ్వాలాముఖి డాక్టర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ సారయ్యను పరామర్శించిన సోదా రామకృష్ణ



**చట్టం /పరకాల ;**పరకాల మున్సిపల్ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య మూడు రోజుల క్రితం ద్విచక్ర వాహన ప్రమాదంలో కాలుకు గాయాలు కాగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పోరండ్ల సంతోష్, నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి సతీష్



**చట్టం జుక్కల్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం నగుల్గామ్ గ్రామంలో క్షేత్రస్థాయిలో సాగు అవుతున్న ముత్యలవార్ బాలాజీ రైతు సోదరుని యొక్క వేరుశెనగ పంటను వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ చిద్రావార్ పరిశీలించి రైతులకు తగు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది. వేరుశెనగ పంటలో ప్రధానంగా టిక్కా ఆకుమచ్చ తెగులు అధిక ఉధృతి, ఐరన్ సూక్ష్మ లోపం లను గమనించి తగు నివారణ చర్యలు సూచించడం జరిగింది. టిక్కా అకుమచ్చ తెగులు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ +డెఫోకొనజోల్ (అమిస్టర్ టాప్) 200ml ఎకరాకు లేదా Metiram 55% and Pyraclostrobin 5% WG (Cabrio top) 500గ్రాములు ఎకరాకు,ఐరన్ సూక్ష్మం పోషక లోప నివారణకు ఫెర్రస్ సల్ఫేట్ 200గ్రాములు ఎకరాకు లేదా ఫార్ములా 6 @200గ్రాములు ఎకరాకు కలిపి పిచికారి చేయాలని సూచించడం జరిగింది. ఎండ తీవ్రత పెరిగడం వలన తగినంత తేమ భూమిలో వుండేటట్లు చూడాలని రైతు సోదరునికి వివరించడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్



**చట్టం ధర్పల్లి. ;**ధర్పల్లి మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించేధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ మాలతి మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతులు దళారులకు తమ ధాన్యాన్ని మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320 బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 సన్న రకాలకు రూ. 500 బోనస్ ప్రభుత్వం అందజేస్తుందని, తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతుల తరలించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ ,సిహెచ్. నరసయ్య, వై .గంగారెడ్డి ,ఎం.పీ. గంగారెడ్డి , సిహెచ్. శ్రీనివాస్, సుభాష్,కుమ్మరి గంగారాజ్యం బొక్కల బాలయ్య డైరెక్టర్లు పోతరాజు, గంగారాం,రైతులు తదితరులు పాల్గొన్నారు

## వికాస తరంగణి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



**చట్టం / పరకాల ;** పరకాల పరకాల పట్టణంలో పశువుల ఆసుపత్రి నందు వికాస తరంగణి హన్మకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో గోపూజ నిర్వహించి ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఉపాధ్యక్షులు రిటైర్డ్ పశుసంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ అధికారుల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందిస్తామని వీటిని రైతులు చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పశువుల శుభ్రంగా 60 పశువులకు వైద్యం అందించబడినది. అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. విజయ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమకొండ జిల్లా, డాక్టర్ పి శ్రీనివాస్ సహాయ సంచాలకులు, సిహెచ్ వెంకటేష్ కమిషనర్, డాక్టర్ బి వినయ్, డాక్టర్ శ్రీరామ్ పశువైద్యాధికారులు, పెద్ది ఆంజనేయులు ఎంపీడీవో, రవీందర్ నాథ్, కల్పన, రాంబాయి లాల్ సింగ్, రమేష్, కుమార్ పశు వైద్య సిబ్బంది,కుమారస్వామి, కిషోర్, కోటి, రవి పశువుల మందుల షాపుల యజమాన్యం సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు దయాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు

## బిచ్కుంద మండలం మున్నూరు కాపు కార్యవర్గ సమావేశం



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల మున్నూరు కాపు కార్యవర్గ మండల అధ్యక్షులు దర్పల్ సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది . ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్ పటేల్, పెట్టి గాడి అంజయ్య, మాజీ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ గంగాధర్ హాజరైనారు, సమావేశంలో మండలంలోని అన్ని కమిటీలు ఏర్పాటుచేసిన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు. మండల కుల బాంధవులు అన్ని గ్రామాలు పర్యటన చేసి మున్నూరు కాపు అందరిని ఏకం చేయవలెనని సూచించారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్ మీడియట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఇవ్వవలెనని వారు భవిష్యత్తు సూచనలు చేయాలని సూచించారు. అంజన్న మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు జెండాలు ఎగరవేయాలని సూచించారు. బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వివిధ కమిటీలను ప్రకటించి వారికి సన్మానం చేశారు. ఈ సమావేశానికి బిచ్కుంద మండలం మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు శెట్పల్లి విష్ణు, రైతు అధ్యక్షుడు దర్పల్ అశోక్, ఉపాధ్యక్షుడు విష్ణు, టౌన్ అధ్యక్షులు సాయిని అశోక్, గౌరవ అధ్యక్షులు నాల్చర్ రాజు ,సోపాన్, దర్పల్ గంగాధర్ ,గడ్డం అరవింద్ సార్, హాజీ బాలరాజ్, పుల్లెన్ విట్టల్, సాయిని బసవరాజ్, బాలకృష్ణ మరియు మున్నూరు కాపు పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల హక్కులు హరిస్తే సహించం

- **రామోజీ ఫిలిం సిటీ భూకబ్జాపై సిపిఎం ఉద్యమబాట**
- **న్యాయం కోసం పోరాడితే నిర్బంధమా.?పోలీసుల లాఠీచార్జ్ పై తీవ్ర వ్యతిరేకత**
- **పేదలకు కేటాయించిన భూములను వెంటనే అప్పగించండి.**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీను నాయక్**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్ పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 189, 203లో 577 మంది పేదలకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలు మంజూరు చేసింది. అయితే, ఈ భూములను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం అక్రమంగా ఆక్రమించింది. పేదలకు మరో చోట భూములు కేటాయిస్తామని నమ్మించి మోసం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీను నాయక్ ఆరోపించారు.

పేదల నిరసనపై ప్రభుత్వ నిర్బంధం ఖండనీయం తమ హక్కులను సాధించుకునేందుకు పేదలు పోరాటానికి దిగితే, పోలీసులు వారిని అడ్డుకోవడమే కాకుండా, లాఠీచార్జ్ చేసి భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటనను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. పేదల భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టి, తమ హక్కుల కోసం పోరాడుతున్న సీపీఎం నాయకులను అరెస్టు చేయడం అవమానకరం.సిపిఎం నాయకుల అరెస్ట్ పై తీవ్ర వ్యతిరేకతఈ పోరాటాన్ని నడిపిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యతో పాటు ఇతర నాయకులను గాయపరిచి అరెస్టు చేయడం సిగ్గుచేటు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి, పేదలకు కేటాయించిన భూములను వారికి అప్పగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.

తక్షణమే పేదలకు న్యాయం చేయాలి.పేదలకు భూములు ఇవ్వడంపై అనేక ఆశలు పెట్టుకున్న వారు, ప్రభుత్వం తక్షణమే తమకు హక్కుగా వచ్చిన భూములను అప్పగించాలని కోరుతున్నారు. రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, అరెస్టు చేసిన సీపీఎం నాయకులను, పేదలను బేషరతుగా విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**చట్టం బైంసా :** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారంజై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చెయ్యాలి అని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా తానూర్ మండలం ఇన్చార్జి పత్తి రెడ్డి రాజేష్ మాజీ జడ్పీటీసీ, సారంగాపూర్, బాసర ఇన్చార్జి దేవేందర్ రెడ్డి, మాజీ ఏఎంసి నిర్మల్ దశరథ్ రాజేశ్వర్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చర్చించారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**చట్టం ధర్పల్లి. ;**ధర్పల్లి మండలంలోని సీతయ్య పేట గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇళ్లను బుధవారం ఎంపీడీవో బాల కృష్ణ గ్రామ కార్యదర్శి తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ అనుసరించి లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి సరిపోతాయని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఇంటి నిర్మాణ దశను ఎప్పటికప్పుడు ఫోటోల రూపంలో భద్రపరచాలని ఆయన సూచించారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలన



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలోని బంజపల్లీ గ్రామంలో చేపడుతున్న సీసి రోడ్డు పనులను డిప్యూటీ ఈఈ ప్రభాకర్ భుదవారం పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,ఎంపిడిఓ గంగాధర్,గాండ్ల రమేష్, రాము రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## 18వేల ఆర్ధిక సహాయం



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి:** కాల్వశ్రీరాంపూర్.. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 19992000 సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన బందెల రాజశేఖర్ ఇటీవల యాక్సిడెంట్ కు గురై కుడి కాలు కోల్పోవడం జరిగింది. ఆయనతో పదవ తరగతి కలిసి చదువుకున్న తోటి క్లాసుమేట్ లు బుధవారం 18,000 ఆర్థిక సహాయం అందించి తమ ఉదారత చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దవేనా రాజు, జాలిగం రమేష్, తనుగుల నవీన్, నాగులమల్యాల కిషన్, md. అహ్మద్ పాషా, కోట లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సల్లోల రాందాస్ భైంసా 2లక్షల 15వెలు, సరిత ఎడ్ బిడ్ 32500 రూపాయలు, మహమ్మద్ అజీజ్ ఖాన్ కబీర్ 60వెలు భైంసా సంతోష్ 24వెలు, అశ్విని దెగం 60వెలు.మొత్తం 5.గురు మందికి 2లక్షల 50వెలు రూపాయలు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నియులు భోస్లే నారాయణ్ రావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు, బాధితులు సీఎం రేవంత్ రెడ్డికి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు సీతక్క గారికి నారాయణ్ రావు పటేల్ కు ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చేంద్రే తానూర్ మండలం ఇన్చార్జి పత్తి రెడ్డి రాజేష్ EX జడ్పీటీసీ సారంగాపూర్ బాసర ఇన్చార్జి దేవేందర్ రెడ్డి, EX AMC నిర్మల్ దశరథ్ రాజేశ్వర్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ సారంగాపూర్ ముత్యం రెడ్డి, రామచంద్ర రెడ్డి, జేడీ రామ్, బోజరం పటేల్, శరత్ శివాజీ, రావి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వ్యధ తో ఆత్మ హత్య



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లోని గాంధీనగర్ నివాసి శివశంకర్ మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆత్మ హత్య చేసుకున్నాడు.తన తండ్రి చనిపోయినప్పటి నుండి తీవ్ర ఒత్తిడికి గురై ఒంటరిగా ఉంటూ మానసికంగా బాధపడుతూ అదే బాధతో తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని తన భార్య అవాంఛ లహరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.దర్యాప్తు చేయడం జరుగుతుందని గోదావరిఖని వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూమేష్ తెలిపారు.

## కనిపించడం లేదు,గుర్తిస్తే సమాచారం అందించగలరు



**చట్టం రామగుండం కమిషనరేట్:** విటల్ నగర్ కు చెందిన ఆడెపు వెంకటలక్ష్మి (49) పద్మశాలి ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయింది అని తన కొడుకు అయినా ఆడెపు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తు చేస్తున్నామని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సోనియ తెలిపారు.పై వ్యక్తిని గుర్తించిన ఎడల పోలీసు వారికి 6300827655, Dial 100 సమాచారం అందించగలరు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ...



**చట్టం జుక్కల్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో లాడేగవ్ మాజీ సర్పంచ్ రాజశేఖర్ పటేల్ గారి సోదరుని వివహ వేడుకల జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సార్ హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది, ఈ వివాహ వేడుకలో ,బిచ్కుంద మండల మాజీ జెడ్పిటిసి రాజు బసవరాజ్ పటేల్ , బొల్లి గంగాధర్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హాజరుకావడం జరిగింది.

## రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యప్ప గురూజీ కి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చట్టం జుక్కల్ ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండలంలోని పడంపల్లి గ్రామ వాసి అయినా పెద్దలు రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యప్ప గురూజీ గారు గత కొన్ని రోజులుగా అనరోగ్యం తో ఉండడం వాళ్ళ విషయం తెలుస్కున్న గౌరవ జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే వారి స్వగ్రామానికి వెళ్లి ఆరోగ్య విషయం తెలుసుకుని పరామర్శించడం జరిగింది వారితో పాటు బిచ్కుంద మండల మాజీ జెడ్పిటిసి రాజు శ్రీహరి బొల్లి గంగాధర్, పడంపల్లి మాజీ సర్పంచ్ గంగాధర్ , పడంపల్లి టిఆర్ఎస్ కార్యకర్త శీను, పాల్గొనడం జరిగింది .

## యువత వ్యసనాలకు బలి కావద్దు నార్కోటిక్ డిఎస్పి సోమనాథం



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు ఈరోజు యాంటీ నార్కెటిక్ బ్యూరో ఉమ్మడి నిజామాబాద్ డిఎస్పి ఎం. సోమనాథం కళాశాలను సందర్శించి డ్రగ్స్ రహిత సమాజమే తెలంగాణ ధ్యేయం అను గోడపత్రులను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మత్తుపదార్థాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. స్టెరాయిడ్స్ మరియు మద్యం, ధూమపానం లాంటి వ్యసనాలకు యువత బానిసకావద్దని కళాశాల ప్రిన్సిపల్ కె .అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో సిఐ పూర్ణేశ్వర్, అధ్యాపకులు రఘునాథ్, సంజీవరెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోని నియోజక వర్గంలోని బాసర బైంసా తానూర్ కుబీర్ కుంటాల పలు మండలాల్లో శుక్రవారం మంచి ముహూర్తం ఉండడంతో వివాహ వేడుకలు చాలా ఉన్నందున ఆహ్వానం అందించిన ప్రతి వివాహానికి హాజరై మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ నూతన నవ దంపతులకు సుఖ శాంతులతో నిండు నూరేళ్లు ఉండాలని కోరుతూ తమ దివ్యమైన ఆశీస్సులు అందించారు. అనంతరం స్నేహితులు బంధువులు పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో గ్రామస్తులతో కలిసి పాత జ్ఞాపకాలను నెమరువేస్తూ అందరిని అక్కున చేర్చుకొని స్థాపనతి భోజనం చేశారు. వీరి వెంట దేవిదాస్, ముత్యంరెడ్డి, సాహెబ్ రావు, శంకర్ చంద్రే, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జిల్లా అధ్యక్షుడు నియామకం పట్ల పలువురు హర్షం..



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి. ;**భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా గూడె పు జనార్దన్ రెడ్డి నియామకం పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు మరియు జిల్లా బిజెపి నాయకులు హర్షం ప్రకటిస్తున్నారు. ఈయన నియామకానికి సహకారం అందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, తదితర నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నేడు కుబీర్ మండల్ కు పిసిసి అధ్యక్షులు రాక



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు హల్ద గ్రామంలో జై బాబు జై భీమ్ జై సవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా వారు వస్తున్నట్లు ముధోని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ పత్రిక సమావేశంలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ల ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధన్ అనే కార్యక్రమం కుబీర్ మండల కేంద్రం లో సమస్త కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించుటకు విచ్చేస్తున్న నిర్మల్ జిల్లా అధ్యక్షులు హరి రావు, రామ్ భూపాల్ నిర్మల్ జిల్లా ఇంచార్జి ఉర్దూ అకాడమి చైర్మన్ తహర్ బీన్ ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరవ నియులు భోస్లే నారాయణ్ రావు పటేల్, DCMS నారాయణ్ రెడ్డి కుబీర్ ఇన్చార్జి విచ్చేస్తున్నారు కావున కుబీర్ మండల సమస్త కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు సకాలంలో కార్యక్రమంకు హాజరు కావాలని మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలనీ, ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు జాంబవ చమారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మా యొక్క డిమాండ్ అన్నారు. సగటు మనిషి వ్యక్తి కోణంలో నుంచి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన కృషి వల్ల రిజర్వాయర్ బ్యాంకు సాధ్యపడ్డది. 1935 లో రిజర్వాయర్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున అంబేద్కర్ ఫోటోతో కరెన్సీ నోట్లను ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరసయ్య, గంగాధర్, ప్రధాన సలదారులు బి సుదర్శన్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీనస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బుధవారం కేశవపట్నం వీనస్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎండి కనకం శ్రీనివాస్ 300 మందికి బిపి, షుగర్, సిబిసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీనస్ హాస్పిటల్ డాక్టర్లు మహేష్, వేణు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 148 వాహనాల వేలం : జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** బుధవారం నాడు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (DTC), వికారాబాద్‌లో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, IPS ఆధ్వర్యంలో 148 వాహనాల బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమంలో వదిలివేయబడిన లేదా గుర్తు తెలియని వాహనాలను నిబంధనల ప్రకారం వేలం వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, న్యాయమైన రీతిలో నిర్వహించబడిందని, అందరూ స్వేచ్ఛగా పాల్గొని న్యాయమైన ధరలకు వాహనాలను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించబడిందని చెప్పారు. ఈ వాహనాలపై ఎవరికైనా యాజమాన్య హక్కులు ఉంటే, వారు గతంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించబడిందని, నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేసిన తర్వాతనే వేలం చేపట్టినట్లు ఎస్పీ వివరించారు.కార్యక్రమంలో వాహనాల వేలం కమిటీ ఛైర్మన్ జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు, ఏఓ జోతిర్మని, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు , వేలం క్రయదారులు పాల్గొన్నారు. వేలం విజయవంతంగా పూర్తిచేసి ఆదాయాన్ని సంబంధిత విభాగానికి అప్పగించడం జరిగింది.

## ప్రమాదవశత్తు గోదావరిలో పడి జాలరి మృతి



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం మిట్టాపూర్ గ్రామం వద్ద ఉన్న గోదావరి నదిలో కమ్మరి మడుగులో ప్రమాదవశత్తు పడి జాలరి మృతి చెందినట్లు నవీపేట ఎస్సై వినయ్ బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిట్టాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మన్న అనే వ్యక్తి చేపలు పడుతూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజు మాదిరిగానే చేపలు పట్టడానికి మంగళవారం ఉదయం గ్రామం పక్కన ఉన్న కమ్మరి మడుగులో చేపలు పట్టడానికి వెళ్లి సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి చూడగా మృతుడి బట్టలు, చెప్పులు కనిపించాయి. అక్కడ ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. చీకటి పడటంతో ఇంటికి తిరిగివచ్చారు. బుధవారం ఉదయం వెళ్లి చూడగా గోదావరి నది కమ్మరి మడుగులో శవమై కనిపించాడు. మృతుడి కొడుకు వెళ్లి చూడగా మృతదేహం తన తండ్రిదే అని గుర్తించాడు. మృతుడికి భార్య పోసాని, కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య పోసాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# తమ పెండింగ్ జీతాలు అందించండి

- **త్రిబుల్ ఐటీ కార్మికుల ఆందోళన**



**చట్టం, బాసర :** బాసర ఐఐఐటీ హౌస్ కీపింగ్ కార్మికులు తమ పెండింగ్ జీతాలు ఇవ్వాలని ధర్నా చేస్తున్న దృష్ట్యా వారికీ నైతిక మద్దతుని ఇచ్చి సమస్య పరిష్కారం కొరకు కృషి చేశారు. జనవరి నెల నుంచి పెంచిన వేతనం ఈనెలలోనే ఇవ్వాలని, ప్రతినెలా జీతాలని మొదటివారం లోనే ఇవ్వాలని ESI, PF సరిగ్గా అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్న కార్మికుల్ని కలిసి వారి సమస్యల్ని చరవాణి ద్వారా ముధోల్ నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు రామారావ్ పటేల్ కి విన్నవించగా మ్మెల్యే ఐఐఐటీ బాసర వైస్ చాన్సలార్ గ మాట్లాడి మరో మూడురోజుల్లోపు కాంట్రాక్టర్ ని పిలిపించి మొత్తం పెండింగ్ జీతాలు ఇంక్రిమెంట్ తో కలిపి ప్రభుత్వ జి ఓ ఉత్తర్వుల ప్రకారం ఒకటో తారీకు లోపు ఇప్పిస్తామని స్పష్టమైన హామీని ఇప్పించి కార్మికుల సమస్యలని పరిష్కరించడం కోసం ఎల్లపుడు కార్మికుల పక్షానే ఉంటామని వారికీ ధైర్యాన్ని ఇచ్చారు. తెలంగాణలో ఉన్న ఒకే ఒక ఐఐఐటీ బాసర విద్యార్థుల సమస్యలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకై సరిగ్గా మూడేళ్ళ క్రింద గోడ దూకి మరీ పరిష్కారం కొరకు ముందుకొచ్చిన మీరు నేడు సీఎంగా అధికారిక హోదాలో పదహారు నెలలు అయినా ఇంకా ఇక్కడకి రాలేదు అలాగే IIIT బాసర కై ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఇక్కడి టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ని రెగ్యులరైజ్ చేయాలి మొత్తం సమస్యల్ని పరిష్కరించి త్రిబుల్ ఐటీ బాసరని మరింత ఉన్నతంగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉన్నది అని మరో మారు గుర్తు చేశారు. టెండర్ తీసుకున కాంట్రాక్టర్లు ఈ హౌస్ కీపింగ్ కష్టజీవులకి వేతనాలు ఆపకుండా ఎప్పటికపుడు ఇవ్వాలి. వారి PF ESI కూడా తప్పకుండ అమలు చేయాలి. కొందరికి తక్కువ జీతానికి పెట్టుకొని వెట్టిచాకిరి చేయించుకుంటున్నట్టు తమ దృష్టికి వచ్చింది. పని చేసిన వారికీ పూర్తి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరుగుతోంది లేనిచో లేబర్ కమిషనర్ ని కలిసి కార్మిక చట్టాల అమలుకు పోరాడటం చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముధోల్ మండల నాయకులు తాటివార్ రమేష్, రాజేందర్ వెంకటపూర్, మోహన్ యాదవ్, బత్తిని సాయినాథ్, లవన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లలితకళా సమితి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని లలితకళా సమితి నూతన అధ్యక్షులు గా గోధుర్ మురళి, ప్రధాన కార్యదర్శి గా కోటగిరి చైతన్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం లలితకళా భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లుగా ప్రస్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్, లలితకళా సమితి కన్వీనర్ & న్యాయసలహాదారులు, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకట స్వామి ప్రకటించారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రసిడెంట్ గా మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షులు గా తిరుక్కొవేల లక్ష్మణస్వామి, దేశిరాజు అంజయ్య, బండారి గంగారాం, కోశాధికారిగా మహేందర్, సోప్పరి శ్రీనివాస్, జగదీశ్వర్, మర్రి భాస్కర్, సలహాదారులుగా సౌదాల కమలాకర్, మన్కల గంగాధర్, అందె మారుతి, ఇల్లేందుల అరుణ్ కుమార్, పరాంకుశం నర్సయ్య, నాట్యాచార్యులుగా భూపతి గౌడ్, పిన్నం శెట్టి మధు, బండి చంద్రశేఖర్, అనిల్, మీడియా ఇంచార్జ్ లుగా ఎలిగేటి కృష్ణ, గంగా శ్రీనివాస్, సంజీవ్, దుంపేట స్వామిగౌడ్, తరి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా రాజారామ్, యస్ ఏ రాజు, పి ఎల్ రెడ్డి ఎండి షాబీర్, ఎం విజయ్, శాత్పడి పురుషోత్తం, దినేష్, నాగభూషన్, బండి రవి, బి భూమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏ సందర్భంగా ప్రకటించారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సభ




**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో కుల, మత, వర్గ భేదాలను విడనాడి, ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్ర మోహన్, దేగ పోశెట్టి, జితేందర్, ముత్యం రెడ్డి, చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజి సర్పంచులు, మాజి ఎంపిటిసి లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో మహాజన సభ సమావేశం



**చట్టం న్యూస్ మోస్రా / చందూర్ :** నిజామాబాద్ జిల్లా చందూర్ మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చందూర్ లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సహకర సంఘం చైర్మన్ ప్యారం అశోక్ యాదవ్ అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సమావేశం జరిగింది. ఇందులో అధ్యక్షులు మాట్లా డుతూ.. రైతులు సకాలంలో రుణాలు కట్టుకొని వడ్డీ రాయితీ పొందగలరని సూచించారు. కాల పరిమితి దాటితే అధిక వడ్డీ పడి రైతులు నష్టపోతారని సకాలంలో రుణాలు చెల్లించి అభివృద్ధి పాటుపడగలరని సూచించారు. రైతులు వివిధ అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. రైతు రుణాలు రెండు లక్షల వరకు వెంటనే ఇవ్వాలి రైతు భరోసా సకాలంలో చెల్లించాలి ఖరిప్ పంట రైతు భరోసా కూడా రైతులకు అందించాలని పండిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 రూపాయలు బోనస్ ఇచ్చే అంశాన్ని వెంటనే రైతులకు తెలియజేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు ప్యారామ్ అశోక్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ లు ,మద్దూరి మాధవరెడ్డి, కోతోల్ల శ్రీనివాస్ రెడ్డి, జుకడి లక్ష్మి, మేడిపల్లి సాయిలు, రాథోడ్ భజన్ లాల్, నీరడి బాలయ్య, అంగోత్ శంకర్, రైతులు ప్రజలు పాల్గొనడం జరిగింది. 01/10/2024 నుండి 25/03/2025 వరకు జరిగిన జమ ఖర్చుల ఆమోదం. వరికోనుగోలు గురించి చర్చించడం జరిగింది. హమాలి 14 రూపాయిలు 1 రూపాయి లారి బత్తా ఆమోదించడం జరిగింది అని తెలియజేశారు

## NPRD మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులుగా లక్ష్మి



**చట్టం, నవీపేట్ :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (NPRD) మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు మార్చి 22,23 తేదీల్లో హైదరాబాద్ లో జరిగింది.15 జిల్లాల నుండి 100 మంది మహిళా వికలాంగులు హాజరు అయ్యారు. సదస్సులో రాష్ట్రంలో మహిళా వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగింది. మహిళా వికలాంగుల సమస్యలపై దశలవారీగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహించాలని, మహిళా వికలాంగులపై వేధింపులు, అత్యాచారాలు అరికట్టాలని, సకలాంగుల మహిళలతో సమానంగా మహిళా వికలాంగులకు అవకాశాలు కల్పించాలని, ఇందిరా మహిళా శక్తి పథకంలో 5శాతం కేటాయించాలని సదస్సు తీర్మానం చేసింది.ఈ సదస్సులో NPRD మహిళా విభాగం రాష్ట్ర కమిటీ 27మందితో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది.

## తై బజార్ వేలంపాట వాయిదా



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజు మున్సిపల్ కమిషనర్ రాజు అధ్యక్షతన తైబజార్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో దరఖాస్తు చేసుకున్న ఇద్దరు పాల్గొని వేలం పాడగా ప్రభుత్వం నిర్ణయించిన ధర రాకపోవడంతో తైబజార్ వేలంపాటను శుక్రవారానికి వాయిదా వేశారు. రెండు రోజుల సమయం ఉన్నందున ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ రాజు తెలిపారు.

## మాదిగలకు మంత్రి పదవి కేటాయించాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధత కల్పించినందుకు తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అభినందనలు, జరగబోయే ఎన్నికల్లో ఈ యొక్క సామాజిక వర్గానికి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించాలని మాదిగల అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిగులపు లింగన్న గారు డిమాండ్ చేస్తున్నారు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90%రాయితీ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని ప్రజలు 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం పురపాలక శాఖ ద్వారా ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. కావున పట్టణ ప్రజలు తమ పాత ఆస్తి పన్ను బకాయిలను మార్చి 31 తేదీ లోపు చెల్లించి పట్టణ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పట్టణ ప్రజలను ఆయన కోరారు.

## ప్రతి బుధవారం భైంసాలో గ్రీవెన్స్ డే

- **క్యాంప్ కార్యాలయంలో భరోసా సెంటర్ ప్రారంభిస్తాం**
- **జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ప్రతి బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని డాక్టరు జానకీ షర్మిల తెల్పారు అదేవిధంగా భరోసా సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు ప్రతి బుధవారం భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో భరోసా సెంటర్ లో అనుభజ్ఞులైన కౌన్సిలర్స్ చేత కౌన్సెలింగ్ ప్రారంభం . కొన్ని కేసులలో క్షణికావేశంలో దూరంగా ఉంటున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి మనస్పర్ధలు దూరం చేయటం కోసం భరోసా సెంటర్ ను ప్రారంభించి ఈ రోజు కొంత మంది కి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. ప్రతి బుధవారం భరోసా సిబ్బంది భైంసా పట్టణం లోని క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి బుధవారం భైంసా పట్టణంలోని ఎస్పి క్యాంప్ కార్యాలయంలో ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మాట్లాడుతూ**

ప్రతి బుధవారం భరోసా సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉంటారు కాబట్టి అనుభవజ్ఞులైన కౌన్సిలర్ ల యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేసారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్, మల్లేష్, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై 25%రాయితీ




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం రోజు సబ్ రిజిస్ట్రార్ మహేందర్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై 25% రాయితీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మార్చి 31 తేదీ చివరి తేదీ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు దాదాపు 50 వరకు డాక్యుమెంట్లను ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ద్వారా రిజిస్ట్రేషన్ చేశామన్నారు. ప్రతిరోజు ప్రభుత్వానికి రిపోర్టును నివేదిస్తున్నామన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీలో అధికారులతో ప్రత్యేక సమీక్ష

**చట్టం, బాసర :** రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర త్రిబుల్ ఐటీలో బుధవారం వీసీ సమీక్ష సమావేశంతెలంగాణ ఉన్నత విద్య శాఖ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా సంస్థల్లో న్యాక్ అక్రిడిటేషన్, నాణ్యమైన విద్య ప్రాముఖ్యతలను గురించి యునివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో సమావేశం జరిగింది. సమావేశ వివరాలను ఆర్జీయూకేటీ అధ్యాపకులతో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, ఏవో రణధీర్, అసోసియేట్ డీన్‌లు హాజరైయ్యారు. వీసీ సమావేశంలో మాట్లాడుతూ నాక్ అక్రిడిటేషన్ తో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇన్‌స్టిట్యూషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (IQAC), సెల్ఫ్‌స్టడీ రిపోర్ట్స్ (SSR) పై దృష్టి సారించాలని, న్యాక్ అక్రిడిటేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశం నొక్కి చెప్పారు. సజావుగా అక్రిడిటేషన్ ప్రక్రియను నిర్ధారించడానికి ప్రతి విభాగం సమన్వయం చేసి సమన్వయకర్తలను నిమగ్నం చేయాలని సూచించారు. వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సమావేశాలు, అధ్యాపక విజయాలు, ఔట్రీచ్, ప్రాజెక్ట్ వర్క్‌లను సమన్వయం చేయాలని వెల్లడించారు. విద్యార్థి, అధ్యాపక మార్గదర్శక కార్యక్రమాలను హైలైట్ చేసే వార్షిక నివేదికలతో సహా గత ఐదు సంవత్సరాల రికార్డును సంస్థలు నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి



చెప్పారు. విద్యార్థులకు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని నిర్ధారించడానికి విద్యుత్, నీరు, వైద్య సౌకర్యాలు వంటి ముఖ్యమైన సేవలను అందించడం ప్రాముఖ్యతను కూడా సమావేశం హైలైట్ చేసింది. టెక్ ఫెస్ట్, స్పోర్ట్స్ డే, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి ఇటీవలి కార్యక్రమాలను నిర్వహించడంలో అధ్యాపకులు, కన్వీనర్ల అద్భుతమైన సహకారాన్ని ప్రశంసించారు. నాక్ అక్రిడిటేషన్‌ను సులభతరం చేయడానికి, అవసరమైన దశలు, అవసరమైన డాక్యుమెంటేషన్‌ను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో వివరించారు. ఈ సమావేశంలో అసోసియేట్ డీన్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. ప్రెస్ నోట్ వీసీ సమీక్ష సమావేశం

తెలంగాణ ఉన్నత విద్య శాఖ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా సంస్థల్లో న్యాక్ అక్రిడిటేషన్, నాణ్యమైన విద్య ప్రాముఖ్యతలను గురించి యునివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో సమావేశం జరిగింది. సమావేశ వివరాలను ఆర్జీయూకేటీ అధ్యాపకులతో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, ఏవో రణధీర్, అసోసియేట్ డీన్‌లు హాజరైయ్యారు. వీసీ సమావేశంలో మాట్లాడుతూ నాక్ అక్రిడిటేషన్ తో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇన్‌స్టిట్యూషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (IQAC), సెల్ఫ్‌స్టడీ రిపోర్ట్స్ (SSR) పై దృష్టి సారించాలని, న్యాక్ అక్రిడిటేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశం నొక్కి చెప్పారు. సజావుగా అక్రిడిటేషన్ ప్రక్రియను నిర్ధారించడానికి ప్రతి విభాగం సమన్వయం చేసి సమన్వయకర్తలను నిమగ్నం చేయాలని సూచించారు. వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సమావేశాలు, అధ్యాపక విజయాలు, ఔట్రీచ్, ప్రాజెక్ట్ వర్క్‌లను సమన్వయం చేయాలని వెల్లడించారు. విద్యార్థి, అధ్యాపక మార్గదర్శక కార్యక్రమాలను హైలైట్ చేసే వార్షిక నివేదికలతో సహా గత ఐదు సంవత్సరాల రికార్డును సంస్థలు నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యార్థులకు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని నిర్ధారించడానికి విద్యుత్, నీరు, వైద్య సౌకర్యాలు వంటి ముఖ్యమైన సేవలను అందించడం ప్రాముఖ్యతను కూడా సమావేశం హైలైట్ చేసింది. టెక్ ఫెస్ట్, స్పోర్ట్స్ డే, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి ఇటీవలి కార్యక్రమాలను నిర్వహించడంలో అధ్యాపకులు, కన్వీనర్ల అద్భుతమైన సహకారాన్ని ప్రశంసించారు. నాక్ అక్రిడిటేషన్‌ను సులభతరం చేయడానికి, అవసరమైన దశలు, అవసరమైన డాక్యుమెంటేషన్‌ను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో వివరించారు. ఈ సమావేశంలో అసోసియేట్ డీన్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఎసిపికి వినతి పత్రం అందజేత



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి, ఆదేశానుసారం రాష్ట్ర నాయకులు ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, సూచన మేరకు ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ పై అనుచిత వాక్యాలు చేసినందుకు కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై ఏసిపి వెంకటేశ్వర రెడ్డి,కి ఫిర్యాదుతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాజీ కేంద్ర మంత్రి కేసీఆర్, పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గు చెట్టు అన్నారు. ఇట్టి వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొవాలని లేకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్వసమాజ్ అధ్యక్షులు సుంకరి రవి, సీనియర్ నాయకులు దొండి శ్యామ్, మీర శ్రావణ్, యువజన విభాగం అధ్యక్షుడు గుంజల పృథ్వీరాజ్, మండల యువజన అధ్యక్షులు అగ్గు క్రాంతి, శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు విడుదల



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. మన వికారాబాద్ జిల్లాలో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి, స్త్రీనిది ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగింది.దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.


## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

- **జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ;** రూరల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ,కిరణ్,ఖరే,బుధవారం రోజున.జిల్లాలోని అటవీ గ్రామాలతో పాటు ఎంపిక ప్రాతిపతికన 19 ప్రాథమిక, ఉన్నత పాఠాలల్లో లైబ్రరీలు, స్పోర్ట్స్ కిట్లను, జ్ఞాన్ కి, ఫిట్ కి కార్యక్రమం ద్వారా సంస్థ వ్యవస్థాపకుడు పూణేకు చెందిన ప్రదీప్ లోకండే తన ఆర్గనైజేషన్ ద్వారా అందించడం జరిగిందని, మంచి విలువలకు సంబందించిన పుస్తకాలు, యోగా, ధ్యానం, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాసం, నీతి కథలు, వివిధ రకాల ఉపయోగకరమైన పుస్తకాలు ఉన్నాయని, పిల్లల మనోవికాసానికి, ఆరోగ్యవంత సమాజానికి, లైబ్రరీలు, స్పోర్ట్స్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని, ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ రిలేషన్ సంస్థ ప్రతినిధులు నితీన్ కుమార్ నంద కుమార్, సిసి ఫసియోద్దీన్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులకు ఆశీర్వచనం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోని నియోజకవర్గం లోని తానురు భైంసా బాసర లోకేశ్వరం కుబీర్ కుంటాల మండలాల్లో శుక్రవారం మంచి ముహూర్తం ఉండడంతో పలు వివాహ వేడుకలు పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ అనంతరం నూతన అనవదంపతులకు నిండు నూరేళ్లు సుఖశాంతులతో దాంపత్య జీవితంలో మంచిగా కలిసిమెలిసి ఉండాలని కోరుతూ ఆ భగవంతుని ప్రార్థిస్తూ తమ దివ్యమైన ఆశీస్సులు అందిస్తున్నానని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో పాటు స్నేహితులు బంధువులతో కలిసి శాతంకి భోజనం చేసి కొంతసేపు విరమం తీసుకున్న తర్వాత అందరికీ ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేశారు వీరి వెంట గ్రామస్తులు సహచరులు భారతీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పల్లెల్లో డ్రైనేజీ అస్తవ్యస్తం ఎక్కడి చెత్త అక్కడే..

- **తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామల ప్రజలు**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్యం పట్ల గ్రామాల కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తిన జిల్లా స్థాయి అధికారులు సందర్శించిన స్థానికంగా ఉన్న అధికారుల నుంచి స్పందన కరువు అయ్యిందని ప్రజలు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ పారిశుధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపిన గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండల అధికారులు కూడా గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. మండల పరిధిలోని జిల్లాస్థాయి అధికారులు పర్యటించి సమస్యలు పరిష్కరించాలని చెప్పినా నిధులు లేవని గ్రామ స్థాయి అధికారులు చేతులెత్తేస్తున్నారు. అలాగే లింగంపల్లి గ్యాంగడ గొల్లగూడ పూలపల్లి తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, మురికి కాలువలో చెత్త పేరుకుపోయి, రోడ్లపైకి మురుగు నీరు రావడంతో గ్రామస్తులు అనారోగ్యానికి గురై హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నామని ప్రజలు మని పడుతున్నారు.లింగంపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో పెంట కుప్పలు ఉండడంతో గ్రామాల ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. లింగంపల్లి గ్రామంలో జిల్లా స్థాయి అధికారులు పర్యటించిన ఫలితం శూన్యం గా మారడం విచిత్రంగా కనిపిస్తుందని తెలిపారు. పూలపల్లి గ్రామంలో నీటి సమస్య ఉందని రెండు నెలల నుండి సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని అన్నారు. ఫోన్ చేస్తే కొందరు ఎత్తి మరికొందరు ఎత్తకుండా ఏదో ఒక సాకు చెప్పి పక్కకు తప్పుకుంటున్నారు. ఇప్పటికైనా మండల అధికారులతో పాటు గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్ కు ఘనంగా సన్మానం



**చట్టం న్యూస్ లింగంపేట్ :**లింగంపేట మండల తహసిల్దార్ సురేష్ ను లింగంపేట బిజెపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు లింగంపేట మండల ప్రజలకు నిరుపేద రైతుబిడ్డలకు అండగా నిలబడి అందరికీ స్వచ్ఛందంగా సేవ చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట బిజెపి మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్, ఓబీసీ మోర్చా కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు మహారాజుల మురళి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సని దత్తు రాములు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆంధ్యాల ఉదేష్ బీజేవైఎం లింగంపేట మండల అధ్యక్షులు రజనీ కాంత్, మండల ప్రధాన కార్యదర్శి దురుశెట్టి రవి, లింగంపేట పట్టణ అధ్యక్షులు నరేష్, బూత్ అధ్యక్షులు భీమయ్య, గణేష్, దాసరి సాయిలు, నరేష్ నాయక్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉర్దూ అకాడమీ చైర్మన్ తెహర్ భిన్ అందాన్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు పార్టీని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు అతిధులు పాల్గొన్నారు. అనంతరం సామూహిక ప్రార్ధన నమాజ్ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ తహసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, సిఐ పి.సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, కౌన్సిలర్లు అతిక్, రెహమాన్, ఫయాజ్, ఆజ్జు భాయ్, ఫయుమ్ భయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## లింగంపేట తై బజార్ వేలం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట గ్రామపంచాయతీలో బుధవారం మండల అభివృద్ధి అధికారి నరేష్ అధ్యక్షతనలో తై బజార్ వేలం వేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీలో తై బజార్ వేలం ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ముజీబుద్దీన్ 6 లక్షల 75 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. అతనికి తబజారి వేలం పత్రాన్ని అందజేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి, శ్రవణ్ కుమార్, జీపీ సిబ్బంది బట్టు సాయిలు, మునీరు, ఆజాం, నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు. బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి, మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న వారసంతకు వేలం

**చట్టం, శంకరపట్నం :**శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీలో ఈనెల 29న వారసంత వేలంపాట నిర్వహిస్తున్నట్లు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వేలం పాటదారులు రూ.10000 రుసుము చెల్లించి పాల్గొనాలని తెలిపారు.వారసంత సొంతం చేసుకున్న పాటదారుడు 50% రుసుమ చెల్లించాలని, మిగతా 50% దశలవారీగా చెల్లించాలని తెలిపారు. ఈ వారసంతా వేలంపాటలో మండల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రోడ్డుప్రమాదంలో తాజా మాజీ సర్పంచ్ మృతి

**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలం మలపాటి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంపె ఆశయ్య బుధవారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మాలపాటి కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటు చేశారు. మాలపాటి మొట్టమొదటి సర్పంచ్ గా కంపె ఆశయ్య ను ఎన్నుకున్నారు. ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించారన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మృతునికి భార్య సిద్ధవ్వ ఇద్దరు కుమారులు ఉన్నారు. తాజా మాజీ సర్పంచ్ మృతి చెందడంతో లింగంపేట మండల సర్పంచ్ల ఫోరం ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కానిస్టేబుల్, హోంగార్డు సస్పెన్షన్




**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** విధి నిర్వహణలో దురుసుగా ప్రవర్తించిన బాన్సువాడ పోలీస్ స్టేషన్లోని కానిస్టేబుల్, హోంగార్డులను ఎస్పీ రాజేశ్ చంద్ర సస్పెండ్ చేశారు.బుధవారం ఓల్డ్ బాన్సువాడలోని ఒక కల్లు దుకాణంలో గొల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తాగి న్యూసెన్స్ చేస్తున్నాడని సమాచారం వచ్చింది. దీంతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కిరణ్, హోంగార్డు గంగాధర్ అక్కడికి వెళ్లారు. మద్యం తాగి ఉన్న శ్రీనివాస్ పై కానిస్టేబుల్, హోంగార్డు దురుసుగా ప్రవర్తించారు. అతడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరిని సస్పెండ్ చేసినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా సాయిబాబా



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన తలారి సాయిబాబా బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో లింగంపేట్ మండల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నికలో భాగంగా, సాయిబాబాను మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించారు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సాయిబాబా మాట్లాడుతు తనకు అప్పగించిన బాధ్యతలు తుచ తప్పకుండ పాటిస్తానని అన్నారు, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు అయన ప్రత్యేక కృతజ్ఞులు తెలిపారు, పలువురు సాయిబాబాకు శుభాకాంక్షలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బుర్ర రామకృష్ణ గౌడ్



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో లింగంపేట్ మండల యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని నియమించారు, ఈసందర్భంగా లింగంపేట్ మండల యూవజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బుర్ర రామకృష్ణ గౌడ్ నియమించారు, ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ సెక్రటరీ రాందాస్ రాజేశ్వర్ గౌడ్, యూవజన నాయకులు, లింగంపేట్ మండలం లోని గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్కొన్నారు.

## నవోదయకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక





**చట్టం న్యూస్ లింగంపేట్ :** నవోదయ పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు

లింగంపేట మండల కేంద్రంకు చెందిన సుర్ణ సాయిరాం కుమారుడు సూర్ణ విరాట్ యాదవ్, నిజాంసాగర్ లోని నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం రాత్రి నవోదయ పరీక్ష ఫలితాలు వెల్లడించడంతో ఎంపికయ్యారన్నారు అలాగే శెట్టిపల్లి గ్రామానికి చెందిన అట్టెం శ్రీనివాస్ కుమారుడు అట్టెం మనోజ్ యాదవ్ నిజాంసాగర్ నవోదయ పాఠశాలలకు ఎంపికయ్యారు. నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సాయిరాం శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# వడ్డీ వ్యాపారుల పై జిల్లా ఎస్పీ కొరడా...

- ఇస్తా రాజ్యాంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు..
- జిల్లా వ్యాప్తంగా దాడులు..
- 16 కేసులు నమోదు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కొరఢా ఝులిపించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఆకస్మిక దాడులతో హడలెత్తించారు. అధిక వడ్డీతో అమాయక ప్రజలను నిలువునా దోచుకుంటున్న వర్తకుల భరతం పట్టారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 69 చోట్ల పోలీసులు స్పెషల్ రైడ్స్ చేపట్టారు. మాయమాటలతో నమ్మిస్తూ వారి ఇల్లు, భూమి పత్రాలను తాకట్టు పెట్టుకుని, నిండా ముంచుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. వ్యాపారుల నుంచి విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అనుమానం ఉన్న వ్యాపారులందరిపై దాడులు చేసినట్లు పోలీసులు తెలిపారు.తనిఖీలలో పట్టుబడ్డ ఆధారాలను పరిగణనలోకి తీసుకొని, 16 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక ఎంతోమంది బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దనే మోసపూరిత వ్యాపారులపై దాడులు చేపట్టినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 69 రైడ్స్, 16 కేసులు నమోదు ఇతర డాక్యుమెంట్స్ ను స్వాధీనం చేసుకున్నారు.

**సబ్ డివిజన్ వారిగా**

కామారెడ్డి సబ్ డివిజన్: రైడ్స్42, కేసులు 8
ఎల్లారెడ్డి సబ్ డివిజన్: రైడ్స్12 కేసులు05
బాన్స్ వాడ సబ్ డివిజన్: రైడ్స్15 కేసులు03 నమో చేసినట్లు జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలిపారు

# జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు రాష్ట్రస్థాయి అవార్డులు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బుధవారం హైదరాబాదు గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో శ్రీనిధి 12వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ 202324 ఆర్థిక సంవత్సరానికి గాను, శ్రీనిధి రుణాల వసూలు 88 శాతం, క్రెడిట్ ప్లాన్ అచీవ్మెంట్ లో 105 శాతం లక్ష్యాలను సాధించి ఉత్తమంగా నిలిచినందుకుగాను రాష్ట్రంలోనే రెండవ స్థానం అవార్డు లభించింది. లోకేశ్వరం మండలం ప్రగతి మండల సమాఖ్యకు ఉత్తమ మండల సమస్యగా రాష్ట్రంలో రెండు స్థానం దక్కింది. కాగా జిల్లాకు వరుసగా నాలుగో సంవత్సరం అవార్డు లభించింది. ఈ అవార్డులను డిఆర్డిఓ తరపున జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, ప్రగతి మండల సమాఖ్య అధ్యక్షురాలు సాగర, ఎపిఎం మల్లేష్ లు రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క, చేతుల మీదుగా అందుకున్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా లో కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. భారీ ఈదురు గాలులు, వడగండ్లు, అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న, వరి, నువ్వు, కూరగాయలు తదితర పంటలు నెలకొరిగి దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంటలు చేతికచ్చే దశలో అకాల వర్షాల కారణంగా దెబ్బ తినడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేసి రైతులకు తగిన నష్టపరిహారం అందేలా తగు చర్యలు తీసుకోని ఆదుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ జగిత్యాల జిల్లా కార్యదర్శి పెద్ద గంగారాం, జగిత్యాల మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, మాజీ కౌన్సిలర్ కాయితీ శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కౌడు వెంకన్న, రాపర్తి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా సెక్రటరీ పుప్పాల ప్రభాకర్, జువ్వజీ వాసు, జక్కుల మహేష్, తిరుపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** కామారెడ్డి పట్టణంలోని ధర్మశాల సమీపంలో నివసిస్తున్న మహమ్మద్ యూసుఫ్ అదృశ్యమైనట్లు బుధవారం కామారెడ్డి పోలీసులు తెలిపారు యూసఫ్ వృత్తి పెయింటర్, అనే వ్యక్తి 23 న సాయంత్రం 5 గంటల సమయంలో ఇంట్లో నుండి పెయింటింగ్ పనికి వెళ్తున్నాని,అతని భార్య సాఫీయ బేగం కు చెప్పి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోయేసరికి, భార్య సఫియా బేగం అతని గురించి చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా అతని ఆచూకీ దొరకనందున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది .కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు వైట్ షర్ట్, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఇతని యొక్క ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కి 8712686145, 8712666242 సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పట్టణ కేంద్రంలోని బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. వివిధ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా అన్ని పండుగలను కలిసికట్టుగా సహోదర భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. సమాజ సేవ, దయాగుణం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన ఇంటి నిర్మాణ పరిశీలన

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** బుధవారం సాయంత్రం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. హౌస్ డిజైన్, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలను చేసారు. నిర్మాణ నాణ్యతను మెరుగుపరచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదవారికి ఇండ్లను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. అన్ని మండలాల్లో నిర్మించ తలపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కొనసాగుతోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎంపీడివో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణ పరిధిలో ఆస్తిపన్ను వసులును వందశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ కు ఈనెల 31 వరకు గడవు ఉన్నందున దస్తుదారులు 25 శాతం లబ్ధి పొందేలా ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాలు, హైల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ జర్నలిస్టులకు అందజేయాలి

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్
- టీయూడబ్ల్యుజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకి హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు నియోజవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని టియూడబ్ల్యూజే ఐజేయూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య అన్నారు. బుధవారం రోజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశాలు ఇవ్వాలని, నియోజవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే ఇండ్ల స్థలాలు ఇళ్లు కట్టిస్తామన్న ఎమ్మెల్యేల మాటలు కూడా నిలబెట్టుకోవాలని అన్నారు. నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మాణం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండలాలలో జర్నలిస్టులు గా పనిచేస్తు, మండలంలోని వేరువేరు గ్రామాలకు చెందిన వారై ఉంటారని, అందరికీ ఒకే దగ్గరగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇళ్లల్లో ఒకటి రెండు గృహాలను జర్నలిస్టుకు అందజేయడం ప్రజా ప్రతినిధులకు అధికారులకు పెద్ద సమస్య కాకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి సొంత గ్రామాలలో జర్నలిస్టు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి కచ్చితంగా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై స్థానిక ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో చర్చించి ఇళ్లస్థలాల పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జర్నలిస్టు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చ విధంగా కృషి చేయాలన్నారు.

# పలు పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి విస్తృత తనిఖీలు



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంతో పాటు అష్టా పాఠశాలతో పాటు నిర్మల్ జిల్లా విద్యాధికారి రామారావు విస్తృతంగా పర్యటించి పాఠశాలలో పలు రికార్డులను తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబాలికల తెలుగు మీడియం ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. పాఠశాల విద్యార్థు లు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స( AI ) విద్య పట్ల అవగాహన కల్పించుటకు ప్రతి పాఠశాలలో కంప్యూటర్ల ను వినియోగించుకోవాలని తెలిపినారు. ప్రస్తుతము మన జిల్లాలో 16 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య ప్రారంభం జరిగింది కంప్యూటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎడ్యుకేషన్ ప్రాథమిక స్థాయిలో నిర్వహించే ఎఫ్ ఎల్ ఎన్ కు. దోహద పడుతుంది. ప్రాథమిక స్థాయిలో బి, సి , గ్రేడ్ విద్యార్థుల తెలుగు ఆంగ్లము గణితము లలో పిల్లల స్థాయికి అనుగుణంగా ప్రాక్టీస్ చేయడం వల్ల విద్యార్థుల యొక్క స్థాయి పెరుగుతుంది . వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాలలో స్థాయిలో 50 స్ట్రెంత్ విద్యార్థులు కలిగి ఉంటే అలాంటి పాఠశాలకు కంప్యూటర్లు ప్రభుత్వపరంగా ఇవ్వడం జరుగుతుంది. ఉపాధ్యాయులకు సలహాలను సూచనలను తెలిపినారు. జిల్లా కోఆర్డినేటర్ లింబాద్రి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కవిత జి ,ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు నరసింగ రావు, తెలుగు మీడియం ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ముధోల్ ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకెళ్తా

- శాసనసభలో సమస్యలపై గళం వినిపిస్తున్న ఎమ్మెల్యే రామన్న



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** గత పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరగాల్సి ఉన్న పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడడంతో పదేపదే సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తూ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్బా సర ఆలయం, ట్రిబుల్ ఐటీ సమస్యలపై ప్రతిసారి తన గళాన్ని వినిపిస్తూ, సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు గుండెగాం సమస్య, బాసర ఆలయం, లిఫ్ట్ ఇరిగేషన్, కాలేశ్వరం ప్రాజెక్టు పనులు ఇవన్నీ పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండిపోయాయి 10 సంవత్సరాలుగా జిల్లా మంత్రి గా ఉన్న సమస్యలు నెరవేరక అభివృద్ధిలో వెనుకబడిపోయాం అనే ఆవేదన వ్యక్తం చేశారు. రెండు జాతీయ రహదారులను కలిపితే మాహోర్ కు ఇక్కడి నుండి వెళ్లడంతో మన ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధికి అడుగులు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపాలని నిన్న శాసనసభలో ఎమ్మెల్యే కోరారు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఆయన చేయాల్సినంత చేస్తున్నారు. అభివృద్ధి లక్ష్యంగా, ఈ ప్రాంత సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రామన్న ఆశయాలు నెరవేరితే మన ప్రాంతం సస్యశ్యామలం అవడంతో పాటు అభివృద్ధిలో ముందడుగు వేస్తుందితట్టుకోలేని వారు కొందరు అడ్డంకులు వేస్తున్న ఆయనకున్న పలుకుబడితో పనులు చేయించుకోగలుగుతున్నారు. రామన్న హయంలో ముధోల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆశిద్దాం

# ఏఐసిసీ తెలంగాణ ఇంచార్జ్ ను కలిసిన డీసీసీ చీఫ్...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** న్యూ ఢిల్లీ లో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసిసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ గుప్తా బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ముఖాముఖి సమావేశం లో పాల్గొని పార్టీ స్థితిగతుల పై చర్చించడం జరిగింది .పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపు కు కృషి చేయాలని మీనాక్షి నటరాజన్ సూచించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామంలో పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజలకు వివరించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ శాసనసభ్యులు,సిద్దిపేట్ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, భద్రాచలం మాజీ శాసనసభ్యులు, భద్రాచలం జిల్లా అధ్యక్షులు వీరయ్య పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్యశాఖలో నేటి నుంచి బయోమెట్రిక్

- డి ఎం డి హెచ్ ఓ రాజేందర్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రేపటి నుంచి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ తెలిపారు. గతంలోనే అన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ ద్వారా హాజరును పర్యవేక్షించడం జరిగిందని అయితే సాంకేతిక ఇబ్బందుల వల్ల బయోమెట్రిక్ మరమ్మత్తుల వల్ల కొంతకాలంగా కొన్ని ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ పనిచేయలేదని తెలిపారు. వాటన్నిటిని కూడా మరమ్మత్తులు చేయించి అవసరమైన చోట కొత్త వాటిని బిగించి ఆరోగ్య కేంద్రాలలో బయోమెట్రిక్ హాజరును రేపటి నుంచి అమలు చేస్తున్నట్టు తెలిపారు.

# వడ్డీ, చీటీలు నిర్వహిస్తున్న వ్యాపారుల ఇళ్లపై పోలీసుల సోదాలు

- చెక్ బుక్కులు, ప్రాంసరీ నోటీసులు స్వాధీనం
- నలుగురిపై కేసు నమోదు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో గుట్టు చప్పుడు కాకుండా చీటీలతో పాటు వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న 8 మంది వ్యాపారస్తుల ఇళ్లపై పోలీసులు నాలుగు బృందాలుగా మూకుమ్మడిగా సోదాలు నిర్వహించారు.వడ్డీ, చీటీలు నిర్వహిస్తున్న వ్యాపారుల వద్ద నుంచి ప్రామిసరీ నోట్లు, ఏంటి చెక్ లు తోపాటు విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఎల్లారెడ్డి పట్టణంలో 8 మంది వ్యాపారస్తులపై దాడులు నిర్వహించగా నలుగురి వద్ద విలువైన పత్రాలు లభించడంతో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు బృందాలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ వేడుకలు జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలోని ముస్లిం సోదరులకు మరియు వారి కుటుంబ సభ్యులకు పవిత్ర "రంజాన్" (ఈద్ఉల్ఫితర్) పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ముందస్తుగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నిర్మల్ పట్టణంలో పనిచేస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ మాస ఉపవాసాల సందర్బంగా జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.

**ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ...**

30 రోజులు నమాజ్ మరియు ఉపవాస దీక్షలు పూర్తి చేసుకొంటూ మరియు తమ విదులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా పోలీస్ అధికారులు అందరూ సహకరించినందుకు ధన్యవాదలు. రంజాన్ ఉపవాస దీక్షలు మార్చి 02 నుండి ప్రారంబం అయ్యాయి , ఒక నెల పాటు ఉపవాసం ఉంది అల్లా ను ప్రార్దిస్తారు. రంజాన్ మాసం లో ముస్లిం సోదరులు ఎక్కువ సమయం ప్రార్ధనలు చేస్తారు. ఇస్లాం యొక్క అయిదు సూత్రాలలో ఉపవాసం ఒకటి. కుటుంబం మరియు స్నేహితులతో కలసి భోజనం చేస్తారు. ఏదయినా తప్పులు జరిగితే క్షమించమని అల్లాహ్ ను ప్రార్దిస్తారు. సాయత్రం ఉపవసనికి ముగించటానికి చేసేది ఇఫ్తార్. ఈ ఇఫ్తార్ విందులో పోల్గోన్నదుకు అందరికి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఒ యునుస్ అలి, ఇన్స్పెక్టర్ లు అజయ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, నైలు, గోపినాథ్, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఎచ్.ఓ లు ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 14వ వర్ధంతి వేడుకలు




**చట్టం, హయత్ నగర్:** తెలంగాణ సాయుధ పోరాట యోధులు,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ వర్ధంతి కార్యక్రమం వివీరా హాస్పటల్ సౌజన్యంతో హయత్ నగర్ లోని దయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.వివీర హాస్పటల్ చైర్మన్ మామునూరి ఉపేందర్ గౌడ్, దయ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు మానస గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం కుమారుడు, హైకోర్టు అడ్వకేట్ ,తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, నల్లగొండ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి మల్లేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికు మార్ గౌడ్, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి .నాగరాజు గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహం చేసుకుంటే సమాజ సేవకు సమయం దొరకదని వివాహానికి సైతం దూరంగా ఉండి తన జీవితాన్ని మొత్తం ప్రజాసేవ కే అంకితం చేశారన్నారు. వరుసగా రెండుసార్లు నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొంది నల్ల గొండ జిల్లాను ఎరుపు రంగుగా మార్చారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎన్నో పోరాటాల కొనసాగించారని, నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల ను కొనసాగించాలన్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన అలుపెరుగని పోరాటాలు కొనసాగించారు అన్నారు. అనంతరం దయ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు మానస, ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ..స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ఆయన సమాజానికి చేసిన సేవలను మరువలేమన్నారు. కమ్యూనిస్టు నాయకుడిగా సబ్బండ వర్గాలు, పీడిత ప్రజల హకుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిలిచిన నాయకుడని, విలువలు కలిగిన నాయకుడు ధర్మభిక్షం అందించిన స్ఫూర్తి నేటి తరాలకు అనుసరణీయమని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిధులు ఓల్డ్ ఏజ్ హోమ్ లోని వృద్ధులందరినీ ఆప్యాయంగా పలకరించి వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వారిని శాలువాలతో సత్కరించారు. ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను ముఖ్య అతిధులు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు మామునూరి ఉపేందర్ గౌడ్, దయ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు మానస గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ధర్మ బిక్షం మనవడు కిరణ్ కుమార్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరభద్రం గౌడ్, రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్,వివీర హాస్పటల్ జీఎం నక్క రంజిత్ గౌడ్, డైరెక్టర్ నాగబాబు, వివేరా హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యంగా నిత్యాన్నదానం



**చట్టం (యాదగిరిగుట్ట) :** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహుడి సన్నిధిలో అసంపూర్తిగా నిలిచిన పనులకు ఒక్కొక్కటిగా మోక్షం కలుగుతోంది. గుట్టలో పెండింగ్ పనుల పూర్తికి సీఎం రేవంత్‌రెడ్డి సుముఖంగా ఉండటంతో, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహించి అసంపూర్తి పనులపై దృష్టి సారించారు. తొలుత అన్నదాన సత్రం, వేద పాఠశాలతో పాటు పలు సివిల్ పనులు పూర్తి చేయనున్నారు. నృసింహుడి క్షేత్రంలో పెండింగ్ పనులపై పూర్తిస్థాయి నివేదికను వైటీడీఏ అధికారులు ఇ ప్పటికే సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు.70 నుంచి 80శాతం పూర్తయిన పనులపై సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వీటిని తొలుత పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అన్నదా న సత్ర భవన నిర్మాణం ఇప్పటికే పూర్తి కాగా, మౌలిక వసతులు కల్పించాల్సి ఉండటంతో అధికారులు ఈ భవన ప్రారంభంపై దృష్టిసారించా రు. దీంతోపాటు క్షేత్రానికి అభిముఖంగా ఉన్న పెద్దగుట్టపై టెంపుల్ సిటీలో వేద పాఠశాల భవనానికి కేటాయించిన 15 ఎకరాల్లో సుమారు రూ.8కోట్లతో భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. యాదగిరి క్షేత్రంలో భక్తులకు నిత్యాన్నదానం బృహత్ కార్యంలా సాగుతోంది. స్వయంభువు దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్నదాన సత్రం ప్రారంభించగా, తొలుత 200 మందితో ఆ తర్వా త 500 మందికి చేరింది. కాలక్రమేణా భక్తుల రాక గణనీయంగా పెరగడంతో నిత్యాన్నదానా న్ని మరింత విస్తృత పరిచారు. ఆ తర్వాత వార్షి క బ్రహ్మోత్సవాల సందర్భంగా 1,000 నుంచి 1,500 మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. ప్రస్తుతం గండిచెరువు సమీపంలో అరకొర సౌకర్యాల నడుమ దీక్షాపరుల మండపంలో నేలపైనే భక్తులు భోజనం చేస్తున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అదే పరిసరాల్లో నూతన అన్నదాన సత్ర భవనం అందుబాటులోకి వచ్చింది. త్వరలో ఈ భవనాన్ని వైటీడీఏ అధికారులు ప్రారంభించనున్నారు. అదేవిధంగా వేద పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ రెండు కార్యక్రమాలు ఒకేసారి నిర్వహిస్తామనిఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు.

## పెట్రోల్ బంకు తనిఖీ




**చట్టం ధర్మవరం:** స్థానిక దుర్గమ్మగుడి సమీపంలోని భారత పెట్రోల్ బంక్‌ను ఆర్డీఓ మహేశ, డీఎస్ఓ వంశీక్రిష్ణారెడ్డి బుధవారం తనిఖీచేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోజు వారి వివరాలను రిజిస్ట్రర్‌లో నమోదు చేయకపోవడం, అదే విధంగా తాగునీరు, వాహనదారుల వాహనాలకు ఉచితంగా అందించే గాలిపంపు సౌకర్యాలు లేకపోవడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం చూసి మండిపడ్డారు. మరోసారి తనిఖీలకు వచ్చినప్పుడు రికార్డులు, సౌకర్యాలు స్పష్టంగా ఉండాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట సీఎస్‌డీటీ సురేంద్రనాథ్, డిప్యూటి తహసీల్దార్ సురేశబాబు ఉన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ



**చట్టం శ్రీకాకుళం క్రైం:** శక్తి యాప్‌తో మహిళ లు, విద్యార్థినులకు రక్షణ ఉంటుందని శక్తి బృందాలు తెలిపాయి. ఈ మేరకు బుధవారం శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యం, ఆత్మరక్షణలో శిక్షణపై డీఎస్పీ వివేకానంద ఆధ్వర్యంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. మునసబుపేటలోని గురజాడ, శ్రీకాకుళంలోని ప్ర భుత్వ మహిళా కళాశాల, అరసవిల్లిలోని ప్రభుత్వ హైస్కూల్ తోపాటు రిమ్స్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు యాప్ ఆవశ్య కతపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ చేతిలో శక్తి యాప్ ఒక ఆయుధంగా నిలుస్తుం దని బృందాలు తెలిపాయి. కళాశాలల్లో మహిళ ల భద్రత కోసం ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌ల ను మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ చంద్రకళ పరిశీలించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ద్వారా బుధవారం ఒక్క రోజే రికార్డు స్థాయిలో 300 మంది విద్యార్థినులతో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఐలు రవి, వాసుదేవరావు, ఏఎస్ఐ అరుణ, శక్తి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ



**చట్టం ఆమదాలవలస:** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదు లు బుధవారం వి ధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మీభాయ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మారుతీనగర్ ప్రాంతానికి చెందిన న్యాయవాదిని అతి దారుణంగా దస్తగిరి అనే వ్యక్తి కత్తులతో దాడి చేసి హత్యచేయ డాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ హత్యకు నిరసనగా ఒక రోజు కోర్టు విధులను బహిష్కరిస్తూ కోర్టు ఆవర ణలో నిరసన చేపట్టారు. న్యాయవాదులు పీవీ నరసింహం, సాధు ధనుంజయరావు, తమ్మినేని అన్నమనాయుడు, వాడవలస రాజేశ్వరరావు, సనపల ప్రసాద్, గరుగుపల్లి వెంకటరావు పాల్గొన్నారు.

## విద్యా రంగంపై కూడా కాంగ్రెస్ రాజకీయమా..? శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు



**చట్టం హైదరాబాద్ :** విద్యారంగంపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం ఆ పార్టీ దివాలాకోరుతనాన్ని నిరూపించుకుంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు. విద్యారంగంపై కాంగ్రెస్ పార్టీకి చిన్నచూపు ఎందుకని నిలదీశారు. అత్యధికంగా పేద ప్రజల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను మరింత మెరుగుపరచాల్సింది పోయి బీఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో విద్యా వికాసానికి కెసిఆర్ గారు పునాది వేశారని, వందలాది గురుకులాలను, ప్రభుత్వ పాఠశాలలను కొత్తగా తెరిచి లక్షలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు. బుధవారం నాడు శాసనమండలిలో విద్యారంగంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా తాము గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం వారిని వల్లకాటికి పంపుతోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకుల విద్యార్థులు ఐఐటీలు, ఐఐఎంలు సహా ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సీట్లు సాధించారని గుర్తు చేశారు. ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీకి తాము వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిడ్డలను పంపితే కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో 84 మంది బిడ్డలను కాటికి పంపిందన్నారు. పేదతల్లి తన పిల్లలను చదివించుకునేందుకు ఎలా తపన పడుతుందో అలాంటి బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని కేసీఆర్ గారు పరితపించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యపై ఖర్చు చేసే విషయంలో ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 200 గురుకులాలు ఉంటే తమ ప్రభుత్వం వాటిని వెయ్యికి పెంచిందన్నారు. ఇప్పుడు ఆ గురుకులాలు ఎలా దెబ్బతిన్నాయో అందరికీ తెలుసన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ రాజకీయ కమిషన్ లా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం తీరును తప్పు బట్టే విధంగా విద్యా కమిషన్ ఎలా వ్యాఖ్యానిస్తుందని.. గత తొమ్మిదిన్నరేళ్లలో విద్యా వ్యవస్థ నాశనమైందని కమిషన్ ఎలా చెబుతోందని నిలదీశారు. తెలంగాణ బిడ్డల చదువుకు మంచి బాటలు వేయాలని కమిషన్ అనుకుంటే గత 60 సంవత్సరాల చరిత్రను ప్రస్తావించాలన్నారు. నిజాం హయాంలో తెలంగాణలో అక్షరాస్యత కేవలం నాలుగు శాతమేనని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో విద్యా వికాసానికి అప్పటి ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు. కేసీఆర్ గారు సీఎం అయ్యాకే విద్యావ్యవస్థను మెరుగు పరిచేందుకు బలమైన పునాదులు వేశారన్నారు. వ్యవస్థలో లోపాలుంటే విద్యా కమిషన్ ఎత్తి చూపాలి కానీ ఇలా పొలిటికల్ కమిషన్ లా వ్యాఖ్యలు చేయడం ఏమిటని నిలదీశారు. కమిషన్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ సిఫార్సులను ఎంతమాత్రం పరిగణలోకి తీసుకోలేదని బడ్జెట్ ప్రతిపాదనలతో తేలిపోయిందన్నారు. రాష్ట్రంలోని 632 మండలాల్లో రూ.31 వేల కోట్లతో పబ్లిక్, ఫౌండేషన్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫార్సు చేసిందని, మొదటి ఏడాదిలో వంద మండలాల్లో రూ.5 వేల కోట్లతో ఈ స్కూళ్లు నిర్మించాలని సిఫార్సు చేస్తే ప్రభుత్వం బడ్జెట్ లో రూ.వంద కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. దీంతోనే కమిషన్ సిఫార్సుల అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎంతో తేటతెల్లమవుతుందన్నారు. ప్రభుత్వానికి విద్యావ్యవస్థను మెరుగు పరచాలన్న చిత్తశుద్ధి లేనప్పుడు కమిషన్ ఎందుకు ఏర్పాటు చేసిందో చెప్పాలన్నారు. కేసీఆర్ గారి ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లను మూసేసిందని తప్పుడు ప్రచారం చేశారని.. కానీ 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే 1,913 స్కూళ్లను మూసేశారని తెలిపారు.

## కంటైనర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన బస్సు



**చట్టం చౌటుప్పల్ రూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం వద్ద జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున 6.15 నిమిషాలకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న 13మంది ప్రయాణికులు గాయపడ్డారు. చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న భారీ కంటైనర్ డ్రైవర్ ఒక్కసారిగా వాహనాన్ని నెమ్మది చేశాడు. దీంతో వెనుక నుంచి వచ్చిన ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. అదే సమయంలో ఇదే వరుసలో బస్సు వెనుక ఉన్న సాయికృష్ణ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో మొత్తం 50 మంది ఉండగా, 13 మంది ప్రయాణికులు గాయపడ్డారు. కంటైనర్ డ్రైవర్ అజాగ్రత్తగా ఎలాంటి సిగ్నల్స్ లేకుండా రోడ్డుపై నడుపుతూ అకస్మాత్తుగా నెమ్మది చేయడంతో వెనుకనుంచి వచ్చిన ట్రావెల్స్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన ముప్పరాజు మణికంఠ, సుజితకుమార్, శ్రీపాద విజయ్, పోలుకొండ అనూష, మణి విశ్వనాథ్, బిపన నాయుడు, బీదన సూతార్, రాయపురెడ్డి వీరవాణి, ఓలేటి మౌనిక, జగన్నాథ్, కాట్రగడ్డ సాయి చైతన్య, గద్దం కిశోర్, శ్రీమన్నారాయణలు ప్రమాదానికి గురయ్యారు. క్షతగాత్రులను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ శివరామకృష్ణ క్యాబినలో ఇరుక్కుపోవడంతో పోలీసులు శ్రమించి బయటకు తీసి ప్రాణాలను రక్షించారు. అయితే ఈ ఘటనలో శివరామకృష్ణ రెండు కాళ్లు విరిగాయి. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై సుమారు అరగంట మేర ట్రాఫిక్ జామ్‌కాగా, కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాద ఘటనపై కంటైనర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. సాయికృష్ణ ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు.

## బడంగ్ పేట్ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




**చట్టం, బడంగ్ పేట్:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ మైనార్టీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ అహ్మద్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందును నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కుల మత భేదాలను విడనాడి సమాజంలో ఐక్యతను, సోదర భావం కల్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు, బడంగ్ పేట్ మైనార్టీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ అహ్మద్, మహమ్మద్ రియాజ్ భారత్ చోడో యాత్రి, రియాసత్ నాయక్, మొహమ్మద్ అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

## తారామతిపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్ :** తారామతిపేటలో బుధవారం సాయంత్రం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముస్లిం సోదరులు సోదరీమణులకు మూల మహేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపి, ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క



**చట్టం గంగారాం:**తేదీ : 26.03.2025 బుధవారం రోజున ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ మరియు గంగారాం మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ల ఆదేశాల మేరకు గంగారం మండలం , మడగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా చుంచా సమ్మయ్య గారు అనారోగ్యం కారణంగా మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈసం సురేష్ మరియు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఇవ్వద్దు : కలెక్టర్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధి కారులతో మాట్లాడుతూ.. పరీక్షా సమయానికి ముందే విద్యార్థులను నిశి తంగా పరిశీలన చేసి కేంద్రంలోకి పంపించాలన్నారు. మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్ట్మెంట్ అధికారిణి మేరీవర్ధనం, కామారెడ్డి తహశీల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టెడు దుఖంలో 'పది' పరీక్షకు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** కంటి రెప్పలా కాపాడిన తండ్రి దూరమ య్యాడనే బాధ ఓ వైపు.. పరీక్ష కాలం మరో వైపు. ఇలాంటి పరిస్థితి పగవా డికి కూడా రాకూడదనే వేదన. అలాంటి తరుణంలో తండ్రి చనిపోయిన బాధను దిగమింగుకుని ఆ అమ్మాయి పరీక్షకు హాజరైంది. భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన విలేకరి సత్యనారా యణ గుండెపోటుతో మరణించారు. కాగా.. ఆయన కుమార్తె కీర్తన తండ్రిని కోల్పోయిన బాధలోనే పదో తరగతి పరీక్ష రాసింది.

## కమిటీలు వేసి భూ సమస్యలు పరిష్కరిస్తాం

- ప్రజా దర్బారులో ఎమ్మెల్యే పరిటాల సునీత



**చట్టం రామగిరి:** ప్రతి గ్రామంలో భూ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయని, అసైన్డమెంట్ కమిటీలను ఏర్పాటుచేసి వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని వెంకటాపురంలో బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం టీడీపీ నాయకులతో సమీక్ష నిర్వహించి గ్రామసమస్యలు తెలుసుకున్నారు. అనంత రం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూ సమస్యల్లో ఎక్కువగా అన్నదమ్ముల పాసు పుస్తకాలు, సరిహద్దు వివాదాలే ఉన్నాయన్నారు. వాటిని గ్రామ పె ద్దల సమక్షంలో పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. గత ప్రభు త్వంలో కక్ష కట్టి పలువురి రేషన కార్డులు తొలగించారని, వాటిని త్వరలో మంజూరు చేస్తామన్నారు. పింఛనల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాతో పాటు ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఇటీవల పార్టీ అధిష్టానం తీసుకొచ్చిన కుటుంబ సాధికారత సర్వే కార్యక్రమాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కేవిస్ఎస్ కార్యక్రమం తరువాత అన్ని కమిటీలను ఏర్పాటుచేస్తామన్నారు.

## ఉపాధికోసం నగరానికి వచ్చిన యువకుడు అనుమానస్పదస్థితిలో మృతి



**చట్టం అంబర్‌పేట :** ఉపాధికోసం నగరానికి వచ్చిన ఓ వ్యక్తి అనుమానస్పదస్థితిలో మృతి చెందాడు. ఈ ఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన కాలా చందర్ ఉపాధి కోసం మంగళవారం సాయంత్రం నగరానికి వచ్చాడు. శివంరోడ్డులో గల శాంతి వెజిటేరియన్ హోటల్‌లో పనిచేసే ఒడిశాకు చెందిన తన స్నేహితుడు పాండు దగ్గరకు వచ్చాడు. తనకు పని కావాలని అడిగాడు. అయితే అతను రోటీ మేకర్ కావడంతో ఇప్పుడే తమ వద్ద పని లేదని, ఇంకా రెండు నెలల సమయం పడుతుందని చెప్పాడు. రాత్రి 10.30కి భోజనం చేసి ఇద్దరు మాట్లాడుకుంటూ ఉన్నారు.అనంతరం హైటెక్ సిటీలో ఉండే తమ ఊరికి చెందిన బంధువుల దగ్గరకు వెళ్తానని చెప్పి వెళ్లాడు. బుధవారం ఉదయం 6 గంటలకు హోటల్ తెరిచే సమయానికి హోటల్ ముందు శవమై పడి ఉన్నాడు. ఇది గమనించిన హోటల్ యాజమాన్యం వెంటనే నల్లకుంట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలను ఘనట స్థలానికి తీసుకువచ్చారు. అయితే అతనికి బాగా మద్యం తాగే అలవాటు ఉందని, మంగళవారం రాత్రి బాగా తాగడంతోనే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఊర్లో కూడా బాగా తాగేవాడని, నగరానికి వచ్చి బాగుపడతాడేమోనని వాళ్ల కుటుంబ సభ్యులు ఇక్కడకు పంపించారని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం రిపోర్టులో అన్ని విషయాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గవర్నర్‌కు వినతి పత్రం అందజేసేందుకు యత్నం.. బీఆర్‌ఎస్ నేతల అరెస్ట్




**చట్టం ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి హాజరయ్యేందుకు ఓయూకు వచ్చిన గవర్నర్‌ను కలిసి వర్సిటీలోని సమస్యలపై వినతిపత్రం అందజేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిని అడ్డుకొని, అదుపులోకి తీసుకొని లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్సిటీలో ఎలాంటి ఆందోళనలు నిర్వహించకుండా అప్రజాస్వామికంగా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల హాస్టళ్లలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, దానిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై అర్ధరాత్రి విద్యార్థినిలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపస్ లోని అన్ని హాస్టల్లో మెస్ లలో నాణ్యత లోపించిందని, నాణ్యతతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. విద్యార్థులు క్యాంపస్‌లో తిరిగేందుకు మరిన్ని ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. యూనివర్సిటీలో సరైన సంఖ్యలో బోధన సిబ్బంది లేక బోధన, పరిశోధనలు కుంటుపడుతున్నాయని వాపోయారు. తక్షణమే వర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, దానికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో విద్యార్థులు ఇన్ని సమస్యల మధ్య కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. వర్సిటీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ నేతలు డాక్టర్ సత్య, గౌతమ్ ప్రసాద్, అస్మా ఉన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



**చట్టం సైదాబాద్:** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బుధవారం సైదాబాద్ సింగరేణి కాలనీ వాంబే క్వార్టర్స్‌లో చోటుచేసుకుంది. బాధితుల, పోలీసుల కథనం ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రమావత్ శివ (28) సింగరేణి కాలనీ బాంబే కాలనీలో నివాసముంటున్నాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి కల్లు తాగి వచ్చాడు.అనంతరం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కల్లుకు బానిస కావడంతో గత కొంతకాలంగా కుటుంబ కలహాలు చోటు చేసుకుంటున్నాయి. కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యకు పాల్పడ్డట్లు స్థానికులు పోలీసులు తెలియజేశారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీన పరుచుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని సెక్టార్ ఎస్ఐ సాయికృష్ణ దర్యాప్తు జరుపుతున్నారు.

## సరూర్ నగర్‌లో ప్రేయసిని చంపేసిన పూజారికి జీవిత ఖైదు



**చట్టం ;**పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని అత్యంత దారుణంగా చంపేసిన పూజారి సాయికృష్ణకు జీవిత ఖైదు పడింది. ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు ఈ మేరకు బుధవారం నాడు తీర్పును వెలువరించింది.వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా పీ గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన అయ్యగారి వెంకట సూర్య సాయికృష్ణ సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్నాడు. స్థానికంగా మైసమ్మ దేవాయంలో పూజారిగా ఉంటూనే భవన నిర్మాణ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా చెన్నైకి చెందిన కురుగంటి అప్సర (30) తన తల్లితో కలిసి ఇదే కాలనీలో నివాసముం టున్నది. గతంలో పలు సినిమాలు, సీరియ ల్స్‌లో చిన్న పాత్రల్లో నటించిన అప్సర ప్రస్తు తం ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నది.

**భక్తురాలిగా పరిచయమై...**

పూజారి సాయికృష్ణ పని చేసే ఆలయానికి వచ్చే క్రమంలో అప్సరకు అతడితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారడంతో ఇద్దరు శారీరకంగా దగ్గరయ్యారు. దీంతో తనను వివాహం చేసుకోవాలని అప్సర తరచూ సాయికృ ష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొదలు పెట్టింది. ఎలాగైనా అప్సరను వదిలించుకోవాలని సాయికృష్ణ నిర్ణయించుకున్నాడు. పథకం ప్ర కారం 2023 జూన్ 3న కోయంబత్తూరుకు వెళ్దామని చెప్పి అప్సరను కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలం లోని సుల్తాన్‌పల్లి శివారులోని గోశాల వైపు సీసీ కెమెరాలు లేని ప్రదేశానికి చేరుకున్నాడు. కారులోనే గాఢనిద్రలో ఉన్న అప్సర ముఖంపై కారుపై కప్పే కవర్‌తో ఊపిరి ఆడకుండా చే సేందుకు యత్నించాడు. ప్రతిఘటించడంతో వెంట తెచ్చుకున్న బెల్లం కొట్టే రాయితో తలపై కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది.

**డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో మృతదేహం**

అప్సర మృతదేహాన్ని కారు బాడీ కవరులో చుట్టి డిక్కీలో వేసుకొని ఇంటి వద్దకు చేరుకున్నాడు. సాయంత్రం మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో సరూర్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయం వెనుక ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లో పడేశాడు. అప్సర తల్లి తన కూతురి గురిం చి ప్రశ్నించగా స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్లిందని, తానే శంషాబాద్‌లో ఆమె స్నేహితుల కారులో ఎక్కించినట్టు నమ్మబలికాడు. తర్వాత ఎన్నిసార్లు ఫోన్ చేసి నా స్పందించడంలేదని నటించాడు. ఏమీ తెలియనట్టు అరుణతో కలిసి శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సాయికృష్ణ మాట తీరుపై అనుమానం వచ్చి, నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు.. నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదు విధించింది.

# పంటలు ఎండుతున్నా ఈ ప్రభుత్వానికి సోయి లేదు



**చట్టం ;**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పంటలు ఎండుతున్నా ఈ ప్రభుత్వానికి సోయి లేదు : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి రాష్ట్రంలో పంటలు ఎండుతున్నా ఈ ప్రభుత్వానికి సోయిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. పంటలు ఎండుతున్నా ఈ ప్రభుత్వానికి సోయి లేదు : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిజోగులాంబ గద్వాల : రాష్ట్రంలో పంటలు ఎండుతున్నా ఈ ప్రభుత్వానికి సోయిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. యాసంగిలో రాష్ట్రంతోపాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని నిరంజన్ రెడ్డి అన్నారు.


జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీ దొడ్డి మండల పరిధిలో నీళ్లు లేక ఎండిన వరి చేనుప్రభుత్వం IAB సమావేశం నిర్వహించకుండా యాసంగి పంటల ప్రణాళిక రూపొందించిందని మాజీ మంత్రి చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడి రైతుల పొలాలకు నీరు ఇచ్చి పంటలను కాపాడలేక పోయారని వాపోయారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే నీటిపారుదల మంత్రి రైతుల బాగోగులు పట్టించుకోకుండా ఆ సీటుపై కన్నేశాడని అన్నారు. పాలమూరు జిల్లా మంత్రికి కక్షలు కార్పణ్యాలపై ఉన్న శ్రద్ధ రైతుల పంటలను కాపాడడంలో లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించడానికి కూడా ఈ నాయకులకు తీరిక లేదని విమర్శించారు. పదేళ్లలో ఎప్పుడు కూడా రైతుల పంటలు ఎండకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలు ఎండడానికి కారణమయ్యాడని ఆరోపించారు. కేటీ దొడ్డి మండలం కొండాపురం గ్రామ పరిధిలో ఎండిన పంటలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. వరంగల్ డిక్లేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను మూడు ఎకరాలతోనే బందు చేసిందని అన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒట్లు వేసి అటు దేవుళ్లను, ఇటు రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేలంపాడు రిజర్వాయర్‌లో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ యాసంగిలో రైతులు ప్రభుత్వం, అధికారుల మాటలు విని పంటలు సాగు చేస్తే.. ఆ పంటలకు ప్రస్తుతం నీరులేక ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆర్డీఎస్ పరిధిలో గత 50 ఏళ్ల కాలంలో ఏనాడు కూడా ఇలాంటి పరిస్థితి కనిపించ లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద 47,000 ఎకరాలలో రైతులు వివిధ పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పది రోజులుగా నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని చెప్పారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతుల పంటలు కాపాడాలని మాజీ మంత్రి కోరారు. ఈ సందర్భంగా మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు బాస్ హనుమంతు నాయుడు, అంగడి బసవరాజు, పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరాములు, మోనేష్ కుమార్, కురువ పల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఓయూలో కొనసాగుతున్న పోలీసు రాజ్యం.. విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు



**చట్టం ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసుల రాజ్యం కొనసాగుతోంది. విద్యార్థులు నిద్ర నుంచి మేల్కొనక ముందే హాస్టల్ గదుల్లోకి ప్రవేశించి బలవంతంగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లకు నిరాటంకంగా తరలిస్తున్నారు. తాజాగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో గవర్నర్ ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థి నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. ఓయూలో వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ ప్రజాస్వామ్య వాతావరణాన్ని సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటున్నట్లుగా ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజాపాలన, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఏడో గ్యారెంటీ అని చెప్పి ఓయూను పోలీసు రాజ్యంగా మార్చి విద్యార్థుల స్వేచ్ఛ, హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూలో ఎలాంటి ఆందోళనలు చేయకూడదంటూ ఈనెల 13న జారీ చేసిన ఏకపక్ష, నియంతృత్వ సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని పది రోజులుగా శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ఇప్పటికీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.పైగా విద్యార్థుల హాస్టల్ లోకి, తరగతి గదుల్లోకి, లైబ్రరీ లోకి పోలీసులకు అనుమతి ఇచ్చి అరెస్టులు చేపించడం దారుణం అన్నారు. ఈ విషయాలను వర్సిటీ ఛాన్స్‌లర్ అయిన గవర్నర్‌కు విన్నవించుకోవడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గమని వాపోయారు. విద్యార్థులు లేవకముందే హాస్టల్ గదుల్లోకి వచ్చి వారిని బెదిరించి అరెస్టు చేస్తే అది ముమ్మాటికీ పోలీసు రాజ్యమేనని అన్నారు. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా పోయిలో ఇప్పుడు నడిచేది పోలీసుల రాజ్యమేనని ఉద్ఘాటించారు.

## రేపటి నుంచి శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు.. ముస్తాబైన మల్లన్న క్షేత్రం..




**చట్టం శ్రీశైలం :** ఉగాది మహోత్సవాలకు శ్రీశైల క్షేత్రం ముస్తాబైంది. ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాల్లో జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జున స్వామివార్లకు విశేషార్చనలు నిర్వహించనున్నారు. మహాశక్తి స్వరూపిణి అయిన భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు వాహన సేవలు జరుగనున్నాయి. ఉత్సవాల్లో తొలి రోజైన గురువారం భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులను అనుగ్రహిస్తారు. సాయంత్రం భృంగి వాహనంపై ఆదిదంపతులు విహరించనున్నారు.28న అమ్మవారు మహాదుర్గ అలంకారణలో దర్శనం ఇవ్వనుండగా.. కైలాస వాహన సేవ జరుగనున్నది. 29న అమ్మవారు చదువుల తల్లీ సరస్వతీదేవిగా కనిపించనున్నది. అదే రోజున ప్రభోత్సవం, నందివాహన సేవతో పాటు వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశాలు జరుగనున్నాయి. ఉగాది పర్వదినమైన 30వ తేదీ రోజున భ్రమరాంబాదేవి రాజరాజేశ్వరిగా అనుగ్రహించనున్నది. ఆలయంలో ఉదయం విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉంటుంది. అదే రోజున సాయంత్రం సమయంలో రథోత్సవం జరుగుతుంది. 30న అమ్మవారు భ్రమరాంబాదేవి నిజ ప్రదర్శనం ఉండనుండగా.. పూర్ణాహుతి, అశ్వవాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల్లో తొలిరోజైన గురువారం యాగశాల ప్రవేశంతో ఉగాది ఉత్సవాలు మొదలవుతాయి. ఉదయం 9 గంటల నుంచి శివ సంకల్పం, గణపతిపూ, కంకణధారణ, చండీశ్వరపూజ, రుత్విగ్వరణం, దీక్షాకంకణధారణ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మండపారాధన, పంచారణార్చన, కలశార్చన, జపానుష్టాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయి. ఇక సాయంత్రం సాయంకాలార్చనలు, చండీశ్వర పూజ, మండపారాధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, నిత్యహవనాలు జరుగుతాయి. భ్రమరాంబ అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, నవావరణార్చన, చండీహోమం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం జరుగుతుంది. ఆ తర్వాత ఏకాంత సేవ ఉంటుంది. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస రావు తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. రకరకాల పూజలతో తీర్చిద్దిద్దారు.

## టీటీడీకి తిరుమల విద్యా సంస్థల చైర్మన్ భారీ విరాళం



**చట్టం తిరుమల :** రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు, నున్న సరోజినిదేవి దంపతులు తిరుమల శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు బుధవారం రూ.1,01,11,111 విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు , అదనపు ఈవోసి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్, అదనపు ఈవో అభినందించారు.

## యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ధర్నా



**చట్టం కవాడిగూడ :** యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూనివర్సిటీలలో పనిచేస్తున్న టైమ్ స్కేల్, డైలీవైజ్, ఎన్ఎంఆర్, కంటింజెంట్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ తదితర నాన్ టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను టైమ్‌స్కేల్ సిబ్బందిగా మార్పుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని, పనిభారం తగ్గించాలన్న డిమాండ్ల సాధన కోసం తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జె.వెంకటేష్ మాట్లాడుతూ.. జెఎన్‌టియు, డాక్టర్ బి.ఆర్.అంబేదర్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలలో ఈపీఎఫ్ అమలు కావడం లేదని, దీనిపై తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఐఆర్ ఐదు శాతం అన్ని యూనివర్సిటీలలో అమలు జరిగే విధంగా చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను టైమ్ స్కేల్ ఉద్యోగులుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలోని నాన్ టీచింగ్ డైలీవేజ్, ఎన్ఎంఆర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ తదితర కేడర్లకు రెగ్యులర్ ఉద్యోగుల మూల వేతనాన్ని కనీస వేతనంగా చెల్లించాలన్నారు. అప్పటి లోగా రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల జీవో 60 ప్రకారం కనీస వేతనాలు తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. జీవో నంబర్ 16 ప్రకారం యూనివర్సిటీలలో ఖాళీల ఆధారంగా టైమ్‌స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ మారితే సిబ్బందిని తొలగించే అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీసెస్ మానుకోవాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, రిటైర్ అయిన సిబ్బందికి ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు.మహిళా ఉద్యోగులకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాలు సర్వీస్ దాటిన వారిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్ ధర్నాలో పాల్గొని మద్దతు పలికారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవి, ప్రధాన కార్యదర్శి వి.నారాయణ, ఉపాధ్యక్షులు ఎం.పద్మశ్రీ, కోశాధికారి మహమ్మద్ సలార్, అమీర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డీడీఎంఎస్ లిటరసీ హౌజ్‌లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



**చట్టం ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌజ్‌లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్ ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, బ్యూటీషియన్ కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కెరీర్ గైడెన్స్, పైథాన్, టైలరింగ్, డిజైనర్ బ్లౌజెస్, డ్రెస్ డిజైనింగ్, మగ్గం వర్క్, జూట్ బ్యాగ్ మేకింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ తదితర కోర్సుల్లో అన్ని వయసుల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారువేసవి నేపథ్యంలో ఏడేళ్ల పైబడిన పిల్లలకు పాట్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, డిజైనర్ పేపర్ బ్యాగ్స్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, యోగా, ఫ్లవర్ మేకింగ్, జ్యువెలరీ మేకింగ్ తదితర కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులు విద్యార్థులు, నిరుద్యోగ యువత, గృహిణిలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సీట్లు పరిమితమని, ముందు వచ్చిన వారికి ప్రథమ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామన్నారు. కోర్సుల్లో చేరేందుకు ఎటువంటి వయోపరిమితి లేదని స్పష్టం చేశారు. కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. ఇతర వివరాలకు 6281139282 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## పెళ్లి కావడం లేదని జీవితం పై విరక్తి చెంది..



**చట్టం మారేడ్‌పల్లి, :** పెళ్లి కావడం లేదని ఓ ప్రభుత్వ వైద్యుడు జీవితం పై విరక్తి చెంది రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్ రాష్ట్రానికి చెందిన పురోహిత్ కిశోర్ (34) కొంత కాలం క్రితం కుటుంబ సభ్యులతో కలిసి కాప్రా సైనిక్‌పురి లో నివాసం ఉంటూ...అల్వాల్‌లోని బస్తీ దవఖానాలో వైద్యుడిగా పని చే స్తున్నాడు.అయితే కిశోర్ కు గత కొద్ది రోజులుగా పెళ్లి సంబంధాలు చూస్తుండగా ఇటీవలే ఓ యువతితో నిశ్చితార్థం జరిగింది. అనంతరం కొద్ది రోజుల తరువాత ఆ పెళ్లి సంబంధం రద్దైంది. దీంతో అప్పటి నుంచి మానసికంగా డాక్టర్ కిశోర్ కుంగిపోతున్నాడు. అప్పటి నుంచి పెళ్లి సంబంధాలు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన మృతుడు కిశోర్‌బుధవారం ఉదయం తన నివాసం నుంచి ద్విచక్ర వాహనం పై కెవెల్లరీ బ్యారక్ రైల్వే స్టేషన్ వద్ద నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM